




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 141 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | సోమవారం 26 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :141 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | MON 26 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- భాషా అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం స్టాలిన్ నివాళి
- తమిళనాడులో హిందీకి ఎప్పటికీ స్థానం లేదని స్పష్టీకరణ
- హిందీ రుద్దడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని మరోసారి ఉద్ఘాటన
- అమరవీరులకు నివాళులర్పించిన పళనిస్వామి, విజయ్

- మిగతా 2లో...



## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- అమెరికా దాడి చేస్తుందనే భయంతో ఖమేనీ రక్షణకు అధికారుల ఏర్పాట్లు
- టెహ్రాన్ లోని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలింపు
- బంకర్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలను కలిపేలా ఏర్పాట్లు ఉన్నట్లు సమచారం

పెన్ పవర్ డెస్క్:ఇరాన్ ను యుద్ధ మేఘాలు కమ్ముకుంటు న్నాయి. అమెరికా సైనిక బలగాలు ఇరాన్ వైపు కదులుతున్నట్లు వార్తలు వెలువడుతు న్నాయి. అగ్రరాజ్యం

- మిగతా 2లో...



# ఏర్పాట్లు ఘనం.. ఫలితం శూన్యం



- సామాన్య భక్తులు సౌకర్యాలు కంటే - విఐపి సేవలలో తరించిన జిల్లా అధికారులు
- ప్రచారం ఒకటి.. ఆచరణ మరొకటి
- గంటల తరబడి కదలని క్యూ లైన్లు
- టిక్కెట్లు ఉన్నా దర్శనం దూరం
- వీఐపీ సేవలకే జిల్లా అధికారుల మక్కువ
- చిన్నారులు, వృద్ధులకు తప్పని అవస్థలు
- భక్తుల ఆగ్రహంతో ఉద్రిక్తత
- పోలీసుదేవస్థాన అధికారుల సమన్వయ లోపం
- రథసప్తమి ఘనతను మసకబార్చిన వ్యవస్థలు

**రాష్ట్ర పండుగగా ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన అరసవెల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలు చివరికి సామాన్య భక్తులకు శ్రమలు, అవస్థలే మిగిల్చాయి. 'సాధారణ భక్తులకే ప్రాధాన్యం' అంటూ ప్రచారం చేసిన జిల్లా యంత్రాంగం, వీఐపీ సేవలకే మొగ్గుచూపడంతో గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి భక్తులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఏర్పాట్లు ఘనంగా కనిపించినా, ఫలితం మాత్రం శూన్యంగానే మిగిలిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం/అరసవిల్లి జనవరి 25 :**

కలియుగ ప్రత్యక్ష దైవం అరసవెల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలు భక్తులకు కష్టాలనే మిగిల్చింది. రథసప్తమి ఉత్సవాలు ఐదురోజులు రాష్ట్ర పండుగుగా ఘనంగా నిర్వహించి, ఉత్సవాలకు సంస్కృత కార్యాక్రమాలతో పాటు వినోద కార్యక్రమాలు ఘనంగా జిల్లా అధికారులు పాలకులు నిర్వహించారు. అంతే కాకుండా రథసప్తమి రోజు స్వామివారి దర్శనానికి వచ్చే సాదారణ భక్తులకు మొదటి ప్రాదాన్యత అని జోరుగా ప్రచారం చేసారు. దీంతో భక్తులు దర్శనాలు సాఫీగా అవుతాయని స్వామివారి దర్శనానికి బారీగా తరలి వచ్చారు. అయితే దర్శనానికి వచ్చిన భక్తులకు అరసవల్లిలో చుక్కలు కనిపించాయి. గంటల తరబడి క్యూ లైన్లలో పడిగాపులు పడాల్సి వచ్చింది. అంతేకాకుండా క్యూలైన్లు గంటల కోలది కదలకపోవడంతో అరసవల్లిలో రథసప్తమి వేళ ఉద్రిక్తత చోటుచేసుకుని భక్తుల ఆగ్రహం జ్వాలలు చెలరేగాయి. టిక్కెట్లు ఉన్నా క్యూ లైన్‌లోకి అనుమతి నిరాకరణ చెయ్యడంతో పాటు ఆలయ అధికారులు సాదారణ భక్తులకు కంటే వీఐపీ సేవలకే ప్రాదాన్యత నివ్వడంతో భక్తులు మండిపడ్డారు. జిల్లా అధికారులు, నాయుకులు గత కొన్ని రోజులుగా ప్రచారంలో సామాన్య భక్తులకే ప్రాదాన్యత అన్న ప్రచారం గాలీ మాటలు గానే మిగిలాయాన్నమాట సర్వత్రా వినిపిస్తోంది. సామాన్య భక్తులను కనీసం పట్టించుకునే దాకాలు ఎక్కడా కనబడలేదు. దీంతో భక్తులు తీవ్రంగా అధికారులు తీరుపై మండిపడ్డారు. అంతేకాక చిన్నారులు, వృద్ధులు క్యూలైన్లలో తీవ్ర అవస్థలు పడినప్పటికీ తమని పట్టించుకునే వారు లేరంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర పండగగా ఐదు రోజులుగా జిల్లా అధికారులు, పాలకులు చేసిన హడావుడి కాస్తా వారి హంగులకే తప్పా సామాన్య భక్తులకు సత్వర దర్శనం కల్పించడంలో జిల్లా యంత్రాంగం పూర్తి వైఫల్యం చెందింది. ఇటు పోలీస్ అటు దేవస్థాన అధికారుల సమన్వయ లోపమే గందరగోళానికి ప్రదాన కారణంగా మారిందని ప్రతీనోట వినిపిస్తోంది. జిల్లా అధికారులు తీరుతో ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు.దీంతో ప్రచారంలో చూపిన రథసప్తమి ఘనత మసకబార్చి భక్తులకు అవ్యవస్థలు మిగిల్చాయని సర్వత్రా వినబడుతుంది.





## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

### ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

- పార్లమెంటు బడ్జెట్ సమావేశాలపై టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అత్యధిక నిధులు రాబట్టాలని ఎంపీలకు స్పష్టమైన ఆదేశం
- అమరావతికి రెండో విడత నిధులు, పోలవరం పూర్తికి సహకారం కోరాలని సూచన
- విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపు

- మిగతా 2లో...

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

- మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన పవన్ కల్యాణ్
- గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ సమర్పణ
- పవన్ కల్యాణ్‌ను ఘనంగా సత్కరించిన గురుద్వారా కమిటీ
- గురు తేగ్ బహదూర్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి
- ఆయన త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తుందన్న పవన్ కల్యాణ్



- మిగతా 2లో...

## 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ

- మన్ కీ బాత్ లో అనంతపురం ప్రజల జల సంరక్షణ కృషిని ప్రశంసించిన మోదీ
- 10కి పైగా జలాశయాల పునరుద్ధరణ, 7 వేల మొక్కలు నాటారని అభినందన
- దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కితాబు




పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నప్పటికీ, అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కరవుకు చిరునామాగా మారిన ప్రాంతంలో సామూహిక కృషితో మార్పు తీసుకువస్తూ

- మిగతా 2లో...

## ప్రభుత్వ జీతం నాకు వద్దు.. ఒక్క రూపాయి కూడా తీసుకోను

### మంతెన సంచలన నిర్ణయం

- ఏపీ ప్రభుత్వ యోగా, నేచురోపతి సలహాదారుగా నియమితులైన మంతెన
- క్యాబినెట్ హోదా ఉన్నా జీతం, సౌకర్యాలు తీసుకోబోనని ప్రకటన
- సీఎం చంద్రబాబు ముందు కఠిన నిబంధనలు పెట్టిన మంతెన సత్యనారాయణ రాజు
- ప్రభుత్వ ధనం ప్రజలదని, దాన్ని స్వీకరించనని స్పష్టీకరణ
- నిస్వార్థ సేవ చేయాలన్న మంతెన నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు

- మిగతా 2లో...





## ఎవరికీ తలవంచం

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఒంటరిగానే విజయం సాధిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ పేర్కొన్నారు. మరికొద్ది నెలల్లో జరిగేది ఎన్నికల పోరు కాదని.. ప్రజాస్వామ్య యుద్ధమన్నారు. మహాబలిపురంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

- మిగతా 2లో...

## జగన్‌కు ఆ అర్హతే లేదు

### మంత్రి నిమ్మల ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్: రాజకీయాల్లో పార్టీని నడిపే అర్హత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. జగన్ పాదయాత్రపై ఆయన స్పందించారు. జగన్ పాదయాత్ర చేస్తోంది జనం కోసం



- మిగతా 2లో...




## సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

### మొత్తం 113 మంది 'పద్మశ్రీ'అవార్డులు

- కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన
- వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు
- తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం
- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
- క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# పాదయాత్ర అసలు ప్లాన్ అదేనా? వ్యూహం వర్కవుట్ అవుతుందా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కేంద్రంలో పట్టు సడలలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా జగన్ పై ఉన్న కేసులు రవ్వంత కూడా కదలడం లేదు. అందులో టీడీపీ కేంద్రంలో ప్రధాన భాగస్వామిగా ఉంది. టీడీపీ వల్లనే కేంద్రంలో బీజేపీ మనుగడ కొనసాగుతుంది. అయినా సరే కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడంలో మాత్రం చంద్రబాబు విఫలమవుతున్నారు. జగన్ అది అడ్వాంటేజీగా తీసుకున్నారు. రెండేళ్లు గడిచిపోతుంది. మరో ఏడాదిన్నరలో జగన్ పాదయాత్రను ప్రారంభించబోతున్నారు. పాదయాత్ర మొదలయితే ఇక కేసుల్లో కదలిక ఉండటం కష్టమేనని అందరికీ తెలుసు. పాదయాత్ర సమయంలో కేసులను కదిలించి లేనిపోని సానుభూతిని కూటమి కొని తెచ్చుకోలేదు.

### అదే జగన్ ధీమా...

అందుకే జగన్ ధీమాగా ఉన్నట్లు కనపడుతుంది. మరొకవైపు పాదయాత్ర ఈసారి సుదీర్ఘంగా కొనసాగించాలని జగన్ నిర్ణయించుకున్నారు. దాదాపు ఏడాదిన్నరకు పైగానే ఆయన జనంలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. జగన్ పాదయాత్రకు ఏదైనా అడ్డంకులు కల్పించినా, నిబంధనల పేరుతో అడ్డు చెప్పినా గత యువగళం పాదయాత్ర తరహాలో మరొకసారి ఏపీలో జగన్ కు అనుకూలంగా సెంటిమెంట్ రాసుకుంటుంది. అందుకే జగన్ పాదయాత్రకు దిగారు. తన పాదయాత్రకు ఏ మాత్రం అడ్డంకి సృష్టించినప్పటికీ అది తనకు, తన పార్టీకి అనుకూలంగా మారుతుందని జగన్ అంచనా వేస్తున్నారు. సానుభూతి కోసం జగన్ ఖచ్చితంగా ప్రయత్నించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

### పాదయాత్ర మొదలయితే...

మరొకవైపు ఇప్పటికే క్యాడర్, లీడర్లు బయటకు వస్తున్నారు. ఇక పాదయాత్ర మొదలయితే మరింత ఉధృతి మొదలవుతుంది. అప్పుడు కేసుల పేరుతో ఏం చేసినా అది జగన్ కు అడ్వాంటేజీగా మారుతుందన్న అంచనాలున్నాయి. జగన్ కూడా అదే కోరుకుంటున్నాడు. తనపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి జైల్లో పెడితే చంద్రబాబు తరహాలో సానుభూతి వర్క్ అవుట్ అవుతుందని ఆశిస్తున్నారు. కానీ జగన్ స్ట్రాటజీ తెలిసిన చంద్రబాబు రాష్ట్రం నుంచి కాకుండా తమ చేతులకు మట్టి అంటకుండా కేంద్ర దర్యాప్తు సంస్థల చేత అరెస్ట్ చేయించాలన్న ఆలోచన చేసినా కూటమిలో బీజేపీ కూడా భాగస్వామి కాబట్టి అది కూడా జగన్ కు సానుకూలమైన అంశమే. అందుకే జగన్ ఈ వ్యూహానికి తెరతీశారు. చంద్రబాబు మాత్రం జగన్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రావడంలో విఫలమయ్యారన్న ముద్ర ఇప్పటికే టీడీపీ క్యాడర్ లో పడింది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దావోస్ వేదికగా ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇరాన్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అమెరికా దాడి చేసే అవకాశం ఉండడంతో తమ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని కాపాడుకోవడానికి చర్యలు చేపట్టారు. ఖమేనీని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలించినట్లు సమాచారం. టెహ్రాన్ లోనే ఈ బంకర్ ఉన్నప్పటికీ కొంతమంది ఉన్నతాధికారులకు తప్ప అది ఎక్కడుందనే విషయం ఎవరికీ తెలియదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఖమేనీని ఉంచిన బంకర్ నుంచే టెహ్రాన్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లేలా పలు సొరంగాలకు అనుసంధానించినట్లు తెలుస్తోంది. సుప్రీం లీడర్ గా తన ఆఫీసు విధులు నిర్వర్తించేందుకు వీలుగా తన చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి బాధ్యతలు అప్పగించారని ఇరాన్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయ పనులు కూడా ఆయనే చూడనున్నట్లు తెలిపాయి. అయితే, ఈ వార్తలను ఇరాన్ ప్రభుత్వ వర్గాలు అధికారికంగా ధృవీకరించలేదు.

## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- మొదటి పేజి తరువాయి

తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తలముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు. 1964-65 మధ్యకాలంలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆత్మార్పణం చేసుకున్న వారిని తమిళనాడు 'భాషా అమరవీరులు'గా గౌరవిస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా హిందీని రుద్దే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో తమిళనాడులో తమిళం, ఇంగ్లీష్ అనే ద్విభాషా సూత్రమే అమలవుతోంది. మరోవైపు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ కూడా భాషా అమరవీరులకు నివాళులు అర్పించారు. "తల్లి తమిళం మా ప్రాణంతో సమానం" అని పళనిస్వామి పేర్కొన్నారు.

# సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

- మొదటి పేజి తరువాయి

హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

**పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైంది వీరే..**

1. ఎ.ఇ. ముత్తునాయగం - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి - కళలు - ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. - సామాజిక సేవ - కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ - వైద్యం - మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య - కళలు - గుజరాత్
6. అశోక్ ఖాడే - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ - క్రీడలు - పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ - క్రీడలు - మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి - కళలు - బీహార్
12. భిక్క్యా లడక్యా ధిందా - కళలు - మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) - కళలు - బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ - సామాజిక సేవ - జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుద్ధి తాటి - సామాజిక సేవ - ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ - సాహిత్యం, విద్య - ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ - కళలు - ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి - కళలు - తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా - కళలు - గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి - కళలు - రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) - కళలు - ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) - కళలు - తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - బీహార్
28. గూడూరు వెంకట్ రావు - వైద్యం - తెలంగాణ
29. హెచ్.వి. హండే - వైద్యం - తమిళనాడు
30. హాలీ వార్ - సామాజిక సేవ - మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) - కళలు - పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా - కళలు - అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ - క్రీడలు - పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ - సామాజిక సేవ - చండీగఢ్
35. జనార్దన్ బాపురావ్ బోథే - సామాజిక సేవ - మహారాష్ట్ర
36. జోగేష్ దేవిరి - ఇతరాలు (వ్యవసాయం) - అస్సాం
37. జుజెర్ వాసి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ - కళలు - పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ - క్రీడలు - పుదుచ్చేరి
40. కె. రామసామి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ - సివిల్ సర్వీస్ - తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ - సాహిత్యం, విద్య - మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ - కళలు - కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ - కళలు - హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి - సామాజిక సేవ - కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
49. కుమార్ బోస్ - కళలు - పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్-క్రిస్టియన్ కోచ్ - కళలు - జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా - సాహిత్యం, విద్య - రష్యా
53. మాధవన్ రంగనాథన్ - కళలు - మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా - సాహిత్యం, విద్య - ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ - సాహిత్యం, విద్య - ఢిల్లీ
58. మంగళా కపూర్ - సాహిత్యం, విద్య - ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ - కళలు - గుజరాత్
60. మోహన్ నగర్ - సామాజిక సేవ - మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ - సాహిత్యం, విద్య - త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా - సామాజిక సేవ - గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ - కళలు - అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ - కళలు - తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ - వైద్యం - లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి - వైద్యం - తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి - కళలు - అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే - సాహిత్యం, విద్య - కర్ణాటక
70. ప్రతీక్ శర్మ - వైద్యం - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ - క్రీడలు - ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - హిమాచల్ ప్రదేశ్
73. ప్రోసెన్‌జిత్ ఛటర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ - వైద్యం - తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) - కళలు - తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి - సివిల్ సర్వీస్ - ఢిల్లీ
77. రబిలాల్ తుడు - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) - ఇతరాలు (వ్యవసాయం) - ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ - కళలు - మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ - కళలు - తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) - ఇతరాలు (పశు సంవర్ధన) - తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ - ఇతరాలు (రేడియో ప్రసారాలు) - ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) - వైద్యం - ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ - సాహిత్యం, విద్య - గుజరాత్
86. రోహిత్ శర్మ - క్రీడలు - మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ - సామాజిక సేవ - కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పొంగెనర్ - కళలు - నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ - ఇతరాలు (ఆధ్యాత్మికత) - పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర - కళలు - ఒడిశా
91. సరోజ్ మండల్ - వైద్యం - పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
94. సవితా పునియా - క్రీడలు - హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ - సాహిత్యం, విద్య - జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి - సాహిత్యం, విద్య - కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ - ఇతరాలు (వ్యవసాయం) - మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కర్ణాటక
99. శ్యామ్ సుందర్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో - కళలు - ఒడిశా
101. శివశంకరి - సాహిత్యం, విద్య - తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి - వైద్యం - కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ - సామాజిక సేవ - రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) - వాణిజ్యం, పరిశ్రమలు - కర్ణాటక
105. తగా రామ్ భీల్ - కళలు - రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య - కళలు - పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ - సామాజిక సేవ - అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం - కళలు - తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి - సాహిత్యం, విద్య - ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్విరిష్విలి (మరణానంతరం) - క్రీడలు - జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) - కళలు - మణిపూర్

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం మహారాష్ట్రలోని ప్రఖ్యాత నాందేడ్ తఖ్త్ సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ఇరువురు నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్‌ను సమర్పించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ కల్యాణ్, మధ్యాహ్నం సచ్ ఖండ్ గురుద్వారాకు చేరుకున్నారు. గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గురుద్వారా ప్రముఖులు పవన్ కల్యాణ్‌కు సంప్రదాయ సిక్కు తలపాగాను అలంకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో కలిసి ప్రధాన మందిరంలోకి ప్రవేశించారు. గురు గోవింద్ సింగ్ సమాధి వద్ద ప్రార్థనలు చేసి, చాదర్ సమర్పించారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రంతో పవన్ కల్యాణ్, ఫడ్నవిస్‌లను ఆశీర్వదించారు. దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను వారు ప్రారంభించారు. అంతకుముందు, తొలిసారి గురుద్వారాకు విచ్చేసిన పవన్ కల్యాణ్‌ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికతో పాటు, సిక్కులు పవిత్రంగా భావించే కిర్పాన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత. ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి మహనీయుడి షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రభుత్వ జీతం నాకు వద్దు.. ఒక్క రూపాయి కూడా తీసుకోను

ప్రముఖ యోగా, ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు తన ప్రభుత్వ పదవికి సంబంధించి ఒక ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యోగా, నేచురోపతి విభాగం సలహాదారుగా నియమితులైన ఆయన, క్యాబినెట్ హోదా ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి జీతభత్యాలు గానీ, ఇతర సౌకర్యాలు గానీ స్వీకరించబోనని స్పష్టం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లో సీఎం చంద్రబాబు.. మంతెన సత్యనారాయణ రాజును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయం తెలిసిందే. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న 'సంజీవని' వంటి ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఆయన సలహాలు తీసుకోవాలని సీఎం భావించారు. ఈ నేపథ్యంలో మంతెనతో సీఎం చంద్రబాబు దాదాపు 20 నిమిషాల పాటు చర్చించి, పదవిని చేపట్టాలని కోరారు. అయితే, ఈ పదవిని స్వీకరించడానికి తాను మొదట విముఖత చూపినట్లు మంతెన తెలిపారు. కేవలం తెరవెనుక ఉండి సలహాలు ఇస్తానని చెప్పగా, అధికారిక హోదా ఉంటేనే సూచనలకు విలువ ఉంటుందని, పనులు వేగంగా జరుగుతాయని సీఎం చంద్రబాబు నచ్చజెప్పినట్లు వివరించారు. ముఖ్యమంత్రి కోరికను కాదనలేక పదవిని స్వీకరించడానికి అంగీకరించినప్పటికీ, తాను కొన్ని కఠినమైన షరతులు విధించినట్లు మంతెన పేర్కొన్నారు.

"నేను ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా జీతంగా తీసుకోను. ప్రభుత్వ వాహనం సహా ఎలాంటి సౌకర్యాలు వినియోగించుకోను. ఈ నిబంధనలకు అంగీకరిస్తేనే బాధ్యతలు చేపడతాను" అని సీఎంకు తేల్చిచెప్పగా, ఆయన అందుకు సమ్మతించారని మంతెన వెల్లడించారు. గత 35 ఏళ్లుగా తన పుస్తకాలపై వచ్చే ఆదాయంతోనే జీవిస్తున్నానని, తాను నిర్వహిస్తున్న ఆశ్రమం నుంచి కూడా జీతం తీసుకోలేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ధనం ప్రజలదేనని, దానిని స్వీకరించకూడదనేది తన జీవిత నియమమని ఆయన అన్నారు.

## 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ

- మొదటి పేజి తరువాయి

దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

2026 సంవత్సరంలో తొలిసారిగా జరిగిన 130వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా చాలా కాలంగా వర్షాభావ పరిస్థితులతో, నీటి కొరతతో అల్లాడుతోందని గుర్తుచేశారు. ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి స్థానిక ప్రజలు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, స్వయంగా 'చేతను' అనే కార్యక్రమం ద్వారా జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు 10కి పైగా చెరువులు, కుంటలను

పునరుద్ధరించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 7 వేలకు పైగా మొక్కలను నాటారని మోదీ వివరించారు. కరవు సీమలో పచ్చదనం నింపేందుకు, భూగర్భ జలాలను పెంచేందుకు వారు చేస్తున్న ఈ సామూహిక కృషి దేశానికే ఆదర్శమని ప్రశంసించారు

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

## జగన్‌కు ఆ అర్హతే లేదు

- మొదటి పేజి తరువాయి

కాదని, అధికారం కోసమని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి ఉన్న సమయంలో ఇసుక, మైనింగ్, లిక్కర్, భూ కబ్జాలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అసత్యాలు ప్రచారం చేయడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని వ్యాఖ్యానించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేప పథకాలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్నా.. వైసీపీ అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చెబుతున్న అసత్యాలను టీడీపీ నేతలు, కార్యకర్తలు తిప్పికొట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.

## ఎవరికీ తలవంచం

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం టీవీకే పార్టీకి 'విజిల్' గుర్తు కేటాయించిన సంగతి తెలిసిందే. దీన్ని ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. 'తమిళనాడు ఎన్నికల్లో ఒంటరిగానే విజయం సాధిస్తాం. అందుకు తగ్గ సైన్యం మావద్ద ఉంది. ఇది ఎన్నికల పోరు కాదు.. ప్రజాస్వామ్య యుద్ధం. అన్నాడీఎంకే ప్రత్యక్షంగా.. డీఎంకే పరోక్షంగా భాజపాకి సరెండర్ అయ్యాయి. టీవీకే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గదు. డీఎంకే ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చింది. ఎవరికీ తలవంచం.. దేనికీ రాజీపడే ప్రసక్తే లేదు. మనమందరం కలిసికట్టుగా ఉంటే విజయం మనదే. రాష్ట్రంలో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైంది' అని విజయ్ అన్నారు. దుష్ట శక్తులను, అవినీతిపరులను ఎదుర్కొనే ధైర్యం తమ పార్టీకి మాత్రమే ఉందన్నారు.

# కలెక్టర్ పి రాజాబాబుకు రాష్ట్రస్థాయి అవార్డు




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 25**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసినందుకు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు కు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. ఉత్తమ ఎన్నికల నిర్వహణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రకాశం జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (పదవీవిరమణ) అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు కు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో చేసిన కృషి ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# సిగరెట్ ధరలకు రెక్కలు

- కందుకూరులో
- ఐటిసి డీలర్ నిలువు దోపిడి
- ధరలు పెరగనున్న
- నేపథ్యంలో పాత స్టాక్ బ్లాక్
- ఎంఆర్పీకి మంగళం
- పెట్టె మీద రూ. 20 నుంచి
- 30 అదనపు వసూళ్లు
- ధూమపాన ప్రియుల
- జేబుకు ఇప్పటి నుండే చిల్లు
- మామూళ్ల
- మత్తులో అధికారులు
- తనిఖీలు నిల్
- ఆదాయం ఫుల్



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జనవరి 25:**

ఫిబ్రవరిలో ప్రవేశపెట్టే బడ్జెట్ సమావేశాల సాకుతో సిగరెట్ హోల్సేల్ వ్యాపారులు దోపిడీకి తెరలేపారు. ప్రభుత్వం పన్నులు పెంచుతుందనే ప్రచారాన్ని ఆసరాగా చేసుకుని, నెల రోజుల ముందు నుంచే సిగరెట్ ప్యాకెట్లపై భారీగా అదనపు వసూళ్లు చేస్తున్నారు. పాత ఎంఆర్పీ ధరలకే కంపెనీల నుండి సరుకు తీసుకున్న వ్యాపారులు, వినియోగదారుడికి వచ్చేసరికి ప్యాకెట్ పై రూ. 20 నుండి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తూ సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్నారు. కందుకూరులో ఐటిసి డీలర్ నిలువ దోపిడీ చేస్తున్న అధికారులు అటువైపు చూడకపోవడం గమనార్హం.

**కృత్రిమ కొరతలి :** బడ్జెట్ సమీపిస్తుండటంతో ప్రధాన బ్రాండ్ల సిగరెట్లను హోల్సేలర్లు గోదాములకు పరిమితం చేశారు. రిటైల్ షాపులకు వెళ్లాల్సిన స్టాక్ ను ఆపివేసి, మార్కెట్ లో కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. అడిగిన వారికి "స్టాక్ లేదు" అని చెబుతూనే, అదనపు ధర ఇస్తామంటే వెనుక దారిలో ప్యాకెట్లను విక్రయిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా రోజుకు లక్షలాది రూపాయల నల్లధనం ఈ రూపంలో చేతులు మారుతోంది. ప్యాకెట్ మీద ఉన్న ధరకంటే ఎక్కువ ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నిస్తే, వ్యాపారుల నుండి పొగరుబోతు సమాధానాలు ఎదురవుతున్నాయి. కంపెనీ రేట్లు పెంచేసింది.. మాకు వచ్చేదే ఎక్కువ రేటుకు.. ఇష్టమైతే తీసుకోండి లేదంటే లేదు అంటూ కస్టమర్లను హేళన చేస్తున్నారు. ఎంఆర్ పీ నిబంధనలను ఉల్లంఘిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రకాశం జిల్లాలో రోజుకు రూ. 4 కోట్ల అమ్మకంలి....**

ప్రకాశం జిల్లాలో రోజుకు సుమారు రూ.4 కోట్ల విలువైన అమ్మకాలు జరుగుతుండగా, రానున్న బడ్జెట్?లో పన్నులు పెరిగే అవకాశం ఉందనే నెపంతో వ్యాపారులు ముందస్తుగా ధరలు పెంచేస్తున్నారు. ఒక్కో ప్యాకెట్?పై సగటున రూ. 25 వరకు అదనంగా వసూలు చేస్తూ, రోజుకు లక్షలల్లో అక్రమ లాభాలను ఆర్జిస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల బలహీ నతను ఆసరాగా చేసుకుని సాగుతున్న ఈ దోపిడీని అరికట్టేందుకు ఐటీసీ అధికారులు, విజిలెన్స్ విభాగం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. హోల్సేల్ గోదాములపై దాడులు నిర్వహించి, సిగరెట్లు ఎంఆర్ పీ ధరలకే విక్రయించేలా కఠిన చర్యలు తీసుకోకపోతే, ఈ బడ్జెట్ సీజన్ ముగిసేలోపు వందల కోట్ల రూపాయల ప్రజల సొమ్ము అక్రమార్కుల పాలు కావడం ఖాయం.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ







**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జనవరి 25**

జనవరి 26న ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ బలగాలు, హోమ్ గార్డులు, ఎన్సీసీ విభాగాల నుండి మొత్తం 6 ప్లాటూన్లతో నిర్వహించిన కవాత్ రిహార్సల్స్ను ఆదివారం జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు. ఈ కవాత్కు ఆర్ఐ రమణ రెడ్డి పెరేడ్ కమాండర్గా వ్యవహరించారు. రిహార్సల్స్లో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీస్ బలగాల కవాత్ను పరిశీలించి కవాత్ ను నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రకాశం పోలీస్ పరేడ్ ద్వారా ప్రకాశం ఖ్యాతిని చాటి చెప్పాలన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ పరేడ్ లో మహిళా, హోమ్ గార్డ్, ఎన్సీసీ ప్లాటూన్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణతంత్ర వేడుకలకు హాజరయ్యే ముఖ్యఅతిథులు, ప్రజానీకానికి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు. గణతంత్ర దినోత్సవం నాడు మరింత ఉత్సాహంగా కవాతు ప్రదర్శన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు సబ్ డివిజన్ సీఐలు శ్రీకాంత్ బాబు, నాగరాజు, శ్రీనివాసరావు, విజయకృష్ణ, సోమశేఖర్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి చరిత్రలో ఇంత అవినీతి ఎప్పుడు జరగలేదు



**కందుకూరు పెన్ పవర్, జనవరి 25**

తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి ఇప్పుడు జరిగినంత అవినీతి ఎప్పుడు జరగలేదని మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో బుర్రా ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ టిడిపి విధానం దోచుకో దాచుకో పంచుకో అన్నట్లే ఉందని అన్నారు. గ్రామస్థాయి నుండి అధిష్టాన వరకు తెలుగుదేశం పార్టీలో అవినీతి తీవ్రస్థాయిలో ఉందన్నారు. ప్రజలకు ఇప్పటికే ఏ పార్టీ ఎలాంటిదో అర్థమయిందని సమయం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తగిన సమయంలో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. గ్రామస్థాయి కమిటీలు వేసి అందరినీ కలుపుకొని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేరు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సంక్షేమ పథకాలను గాలికి వదిలేసారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైకాపా అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, ఈదర రమేష్, అప్పనబోయిన రాజేష్, షేక్ రఫీ, గంగిరెడ్డి, బిల్లా రమణయ్య, ముప్పవరపు కిషోర్, పోతురాజు, ధన కోటి, పులి రమేష్, పెన్న కృష్ణయ్య, అమ్మనబ్రోలు వెంగళరావు, రావులకొల్లు బ్రహ్మానందం, యడ్ల మాధవరెడ్డి, పల్నాటి చెన్నయ్య, వల్లూరి కోటేశ్వరరావు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# మారిన వాతావరణంతో మేఘావృతమైన ఆకాశం

## పడిపోయిన ఉష్ణోగ్రతలు -వీస్తున్న అతి చల్లని గాలులతో ఇబ్బందులు పడుతున్న రోగులు, వృద్ధులు



**కొమరోలు పెన్ పవర్ జనవరి 24**

శనివారం ఉదయం నుంచి వాతావరణం లో మార్పు కనిపించింది .ఆకాశం మేఘాలతో నిండి ఉంటున్నందువల్ల ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీనితో శనివారం ఉదయం నుంచి తుఫాను ప్రభావాన్ని తలపిస్తూ సాయంత్రం వరకు అతి చల్లని గాలులు వీస్తున్నాయి. సాధారణంగా చలికాలం కావడంతో గత నెల నుంచి ఉదయం వేళలో రాత్రి వేళల్లో చలిగాలులు వీస్తున్నాయి. దీనితో ప్రజలు ఇబ్బందులకు, అనారోగ్యాలకు గురి అవుతున్నారు .ఇక అప్పుడప్పుడు తెల్లవారుజాము నుంచి ఉదయం 8 గంటల వరకు కూడా పొగ మంచు దట్టంగా కురుస్తున్నందువల్ల వాహనదారులు, ప్రయాణికులు ,తీవ్ర ఇబ్బందులకు ,భయాందోళన గురవుతున్నారు. కాగా శనివారం ఉదయం నుంచి ఆకాశం మేఘాలతో నిండి ఉంటున్నందువల్ల ఉష్ణోగ్రత పూర్తిగా పడిపోయి చల్లని గాలులు వీస్తున్నాయి. ఇక సాయంత్రం నాలుగు గంటల నుంచి చల్లని గాలుల ప్రభావం అధికమైంది .దీనితో ప్రధాన వీధులు కూడా సాయంత్రం 6 గంటలకు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వ్యాపారస్తులు కూడా తమ దుకాణాలను రాత్రి 7 గంటల లోపే మూసివేసి ఇళ్లకు వెళుతున్నారు. తుఫాను ప్రభావమా ?లేక వాతావరణంలో వచ్చిన సాధారణ మార్పా? అంటూ ప్రజలకు చర్చించుకుంటున్నారు.

# ఓటు హక్కు వినియోగం మనందరి బాధ్యత

**- జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ**






**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ జనవరి 25**

ఓటు హక్కు యొక్క ప్రాధ్యానతను ప్రజలకు తెలియచేయడం, ఎన్నికల సమయంలో ఓటర్లను భాగస్వాములను చేయడమే జాతీయ ఓటరు దినోత్సం యొక్క ముఖ్యఉద్దేశ్యమని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పాల్గొని, జ్యోతి ప్రజ్వలవ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, అధికారులు, విద్యార్థులతో కలసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఓటర్ నమోదు, ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన కోసం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రతి ఏటా జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. విశాలమైన భారతదేశం లో దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న అతి పెద్ద పండుగ జాతీయ ఓటర్ల దినోత్సం అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా మనగడ సాగించేదా అనే సందేహం ప్రపంచదేశాలకు ఉండేదని, అలాంటి సందేహాన్ని పటాపంచలు చేస్తూ ఓటు హక్కు అనే వజ్రాయుధంతో ఇతర దేశాలకు ఆదర్శంగా, బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తూ భారత దేశం యొక్క గొప్పతనాన్ని, ఓటు హక్కు ప్రాధాన్యత, ప్రాముఖ్యత ను తెలియచేయడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో ఎ దేశంలో లేనంత మంది ఓటర్లను కలిగి పారదర్శకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. సామాన్య పౌరుడుగా గర్వపడాల్సిన అంశమేమంటే, ఓటు హక్కుతో తనకు నచ్చిన వ్యక్తిని తమ నాయకుడిగా ఎన్నికోవచ్చున్నారు. 1950 జనవరి 25 భారత ఎన్నికల సంఘం ఏర్పడి నాటి నుండి ఎన్నికల ప్రక్రియలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకువచ్చి అత్యంత పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉండరాదని, చనిపోయిన వ్యక్తికి ఓటు ఉండరాదు అనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఓటర్స్ స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్న లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు మాట్లాడుతూ, ఓటర్లలో చైతన్యం కోసం జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. దేశానికి యువత వెన్నుముకలాంటి వారన్నారు. 18 సంవత్సరాలు నిడిన యువతీ యువకులంతా తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లకు ఎపిక్ కార్డులను అందచేయడంతో పాటు, సీనియర్ ఓటర్లను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్స్ స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియలో విశేష కృషి చేసిన బిఎల్ఓ లను, రెవెన్యూ అధికారులకు ప్రశంసా పత్రాన్ని అందచేయడం జరిగింది. వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందచేసారు. తొలుత ఓటర్ అవగాహన ర్యాలీని, సంతకాల క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఒ లక్ష్మి ప్రసన్న, జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు,డిఆర్డిఎ పిడి నారాయణ, ఉద్యాన శాఖాధికారి గోపి చంద్, జిల్లా ఓటర్ వాచ్ అధికారి వినియోగదారుల సంఘం సభ్యులు నాగేశ్వర రావు, వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల ప్రక్రియ ప్రతినిధులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం...

## ఎంపీడీవో మరియదాస్

**పుల్లలచెరువు పెన్ పవర్ జనవరి 25**






స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుండీ బస్టాండ్ సెంటర్ వరకు కేజీబీవీ విద్యార్థినీలతో ర్యాలీ నిర్వహించి, మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మరియదాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైనదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉందని ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకుంటారని ఆయన అన్నారు. తన ఓటు హక్కుతో నచ్చినవారిని అధికారం కట్టబెడతారని నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగలరని తన ఓటు హక్కుతో శాసించగల శక్తి ఓటరుకు ఉందని పార్లమెంట్, అసెంబ్లీలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఎంతో విలువైన ఓటు హక్కు ఓ వజ్రాయుధమని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే బ్రహ్మాస్త్రంతో శాసించగలిగే హక్కును మనకు కల్పించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకు గాను ఏటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ.. ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది ఆయన అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజైన జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా నిర్వహిస్తున్నారని జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున ప్రతీ ఏటా బూత్లాయిలో, ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించి కొత్తగా ఓటర్లుగా నమోదయిన యువతీ,యువకులకు ఓటర్ ఐడి కార్డులను అందజేశాడు. 2011 నుంచి ఏటా ఒక్కో నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. గతేడాది 11వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని సురక్షితంగా సమాచారం ఇవ్వడం అనే నినాదంతో నిర్వహించారని. ఈ ఏడాది బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత అనే నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహించి దొంగ ఓట్లను నివారించాలన్న లక్ష్యంతో భారత ఎన్నికల కమిషన్ ఓటుకు ఆధార్ను అనుసంధానం చేసింది అని అన్నారు. దాదాపు నూరుశాతం ఓటర్లు ఆధార్కార్డులతో అనుసంధానమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పుల్లా రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, కేజీబీవీ విద్యార్థినీలు,ప్రజలు పాల్గొన్నారు.

## నా భారతదేశం నా ఓటు అంశంపై రెయిన్బో హై స్కూల్ ప్రతిభ





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 25**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను విద్యార్థులకు తెలిపి వారిని చైతన్యం చేసేందుకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రెయిన్బో హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి బహుమతులు గెలుచుకున్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మిని గురుకుల పాఠశాలలో వ్యాసరచన, డిబేట్, పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలో రెయిన్బో హై స్కూల్ విద్యార్థి యన్, పవన్.డిబేట్ లొ ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థిని వి, నేత్రారెడ్డి లను తహసీల్దార్ మంజునాథ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ రెడ్డి, యం ఈ ఓ, పి, అంజనేయులు, మల్లు నాయక్ లు అభినందనలు తెలిపి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణిస్తూ, సామజిక అంశాలపై అవగాహన కలిగివుండాలని ఇతరులకు చైతన్యం చేసేలా మేధా సంపత్తిని పెంచుకోవాలన్నారు.

## నేడుజంతువధ, మాంస విక్రయములు నిషేధం

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 25**



గణతంత్ర్య దినోత్సవము సందర్భంగా సోమవారంనాడు జంతు వధ, మాంస విక్రయములు నిషేదించియున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణములో గల జంతువధ శాలలు, మటన్, చికెన్, చేపలు అమ్ము దుకాణములు మూసివేయవలసినదిగా ఆదేశించడమైనది. శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీల గిద్దలూరు పట్టణ పరిధిలో మాంస విక్రయశాలలు (జంతువధ శాలలు, మటన్, చికెన్, చేపలు) అమ్ము దుకాణములు సోమవారమ నాడు తప్పనిసరిగా మూసివేయుటకు తగు చర్యలు గైకొనాలని కమీషనర్ రామనబాబు ఆదేశించారు.

## శ్రీ భగీరథ సగర సంఘం నూతన క్యాలండర్ ఆవిష్కరణ

### ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 25**

గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నిక కాబడిన శ్రీ భగీరథ సంఘ కమిటీ సభ్యులు అందరూ ఎమ్మెల్యే "ముత్తుముల అశోక్ రెడ్డి ని అధ్యక్షులు గిద్దలూరు మద్దులేటి , సంఘ సభ్యులు కలిసి చేతుల మీదుగా శ్రీ భగీరథ సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు సంఘం సభ్యులు లతో మాట్లాడతూ ముందుగా సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు సంఘం అభివృద్ధి కి ప్రజలకు ఎటువంటి సహాయ సహకారం కావాలి అన్నా నా పూర్తి మద్దతు ఉంటుంది ఎమ్మెల్యే తెలిపారు అనంతరం సంఘం సభ్యులు శాలువా పూల మాలతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో గిద్దలూరు రాచర్ల సంఘశీ ,అధ్యక్షులుగిద్దలూరు మద్దులేటీ ప్రధాన కార్యదర్శి పసుపుల రామాంజనేయులు,కోశాధికారి జూటూరి చిన్నసుబ్బ రాయుడు ఉపాధ్యక్షులు కొప్పుల చిన్న నరసింహులు,గౌరవ అధ్యక్షులు మజ్జారి రాములు గిద్దలూరు మండల అధ్యక్షులు పోలేబోయిన చిన్న పాండు, ఉపాధ్యక్షులు ఇప్పాల వెంకటేశ్వర్లు,సహకార్యదర్శులు కాకర్ల శ్రీనివాసుల, కొమరోలు శ్రీనివాసులు,కాకర్ల కాశయ్య,గండు మోహన్ వెంకటేశ్వరరావు,మజ్జారి రామసుబ్బయ్య,కొప్పుల పెద్ద నరసింహులు, చౌడబోయిన వెంకటరమణ,కొప్పుల వీరనారాయణ,కాకర్ల వెంకటేశ్వర్లు, కాకర్ల రవికుమార్, కాకర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకం

### - జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జనవరి 25**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఈ అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా పోలీస్ గ్రౌండ్లో జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులు, సిబ్బందితో "ఓటర్స్ డే" ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత్లో జనవరి 25వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందని ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామని, దేశంలో 1950 జనవరి 25న ఎన్నికల కమిషన్ ను ఏర్పాటు చేసిన సందర్భంగా నేషనల్ ఓటర్స్ డేను నిర్వహిస్తున్నమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశమని, 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులను నూతన ఓటరుగా నమోదు చేయుట ద్వారా వారిని ప్రజాస్వామ్యంలో భాగస్వాములను చేయటమన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో ఓటు ఎంతో పవిత్రమైనదన్నారు. ఓటు హక్కు ద్వారా ఎంతో మనల్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోగలుగుతున్నా మన్నారు. మతం,జాతి,కులం,వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు సబ్ డివిజన్ సీఐలు శ్రీకాంత్ బాబు, నాగరాజు, శ్రీనివాసరావు,విజయకృష్ణ, ఆర్ఐలు సీతారామిరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైవర్ సమయస్ఫూర్తి తప్పిన పెను ప్రమాదం



**పొదిలి, పెన్ పవర్, జనవరి 25**

ఒక ఆర్టీసీ డ్రైవర్ సమయస్ఫూర్తి వల్ల పెను ప్రమాదం తప్పింది. పొదిలి పట్టణానికి సమీపంలోని కాటూరి వారి పాలెం-అగ్రహారం గ్రామాల మధ్యలో ఆదివారం నాడు ఒంగోలు నుండి మార్కాపురం కు వెళ్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు డ్రైవర్ నాగేశ్వరరావు హఠాత్తుగా అస్వస్థకు గురయ్యారు. దీంతో డ్రైవర్ నాగేశ్వరరావు సమయస్ఫూర్తిగా రోడ్డు ప్రక్కన నిలబెట్టడంతో ప్రమాదం తప్పిపోయింది. బస్సు కండక్టర్ నారాయణమ్మ స్పందించి వెంటనే 108 అధికారులకు సమాచారం అందించడంతో సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని డ్రైవర్ నాగేశ్వరరావును స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేర్పించి వైద్య సేవలు అందిస్తున్నారు. డ్రైవర్ నాగేశ్వరరావు సమయస్ఫూర్తి వల్ల ప్రమాదం తప్పిపోయిందని, డ్రైవర్ అస్వస్థకు గురి అయ్యే సమయంలో బస్సులో మొత్తం 47 మంది ప్రయాణికులు ఉన్నారని పలువురు చెప్పారు.

# కిడ్నీ వ్యాధి గ్రస్తునికి 40 వేల రూపాయలు

## ఆర్థిక సహాయం అందజేసిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

### కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన కాశీ రావుకు ఆర్థిక సహాయం అందజేత



**కొమరోలు పెన్ పవర్ జనవరి 25**

రెండు కిడ్నీలు పాడైపోయి తీవ్ర అనారోగ్యానికి ,ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్న కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన కాశీరావుకు ఆదివారం అమ్మ ఫౌండేషన్ వ్యవస్థకు అధ్యక్షులు, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ధాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన కాశీరావుకు రెండు కిడ్నీలు పాడైపోయాయి. దీనితో కాశీ రావు నంద్యాలలోని ఆసుపత్రిలో చేరారు. అయితే వైద్యం చేయించుకునేందుకు తగిన ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి ,కుటుంబ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నది.సదరు సమాచారం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆదివారం నంద్యాలకు వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాశీరావుకు 40,000 ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు. తన ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక పరిస్థితి తెలుసుకొని తనకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు కాశీ రావు, ఆయన కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ కార్యదర్శి పం దన పోయిన భూపాల్, సభ్యులు కాశీరావు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని దివ్యశ్రీ ను జాయింట్ కలెక్టర్ అభినందనలు



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 25**

16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని మండల స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ద్వితీయ స్తానం లో నిలిచిన బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని వి.దివ్యశ్రీ ను వెలుగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ అభినందనలు తెలిపారు.ఆదివారం 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బాలుర గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ముఖ్య అతిధులు గా సత్యనారాయణ రెడ్డి పాల్గొని వ్యాస రచన పోటీల్లో మండల స్థాయిలో ద్వితీయ స్థానం నిలిచిన 8 వ తరగతి విద్యార్థిని దివ్యశ్రీ కు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని,విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ తో చదువుకొంటూ ఓటు ప్రాధాన్యత ను తెలుసుకొని దాని విలువను తల్లిదండ్రులకు తెలియజేసి ప్రజాస్వామ్యం ను విజయవంతం చెయ్యడం లో ముఖ్య పాత్రను పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమం లొ తహసీల్దార్ డి, మంజునాధ రెడ్డి, యం ఈ ఓ లు పి, ఆంజినేయులు, మల్లు నాయక్,బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో నేరాల నియంత్రణే లక్ష్యం

### - జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జనవరి 25**



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల ప్రజల భద్రతకు భంగం కలగకుండా, పరిసరాల పరిశుభ్రతను కాపాడేందుకు, నేరాలు నియంత్రణ కొరకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రక్రియను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, అకతాయిల అల్లర్లు, చిన్న చిన్న ఘర్షణలు, మహిళలు, వృద్ధులకు కలిగే ఇబ్బందులను నివారించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జనవరి నెల నుండి ఇప్పటివరకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన 231 ప్రదేశాలను గుర్తించగా, వాటిలో 193 ప్రదేశాలను ఇప్పటికే శుభ్రం చేయడం జరిగిందన్నారు. మిగిలిన ప్రదేశాలను కూడా శుభ్రపరిచే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిని గమనించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు. అదేవిధంగా, స్మార్ట్ ఫోన్ ద్వారా వీడియో రికార్డు చేసి పోలీస్ శాఖ వాట్సాప్ నెంబర్ 9121102266 కు పంపవచ్చని లేదా 112 కు డయల్ చేయవచ్చని సూచించారు. ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

# ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం

## జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 25**

గిద్దలూరు పట్టణం తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి " పాల్గొన్నారు. అధికారులు ,పట్టణ నాయకులు ఎమ్మెల్యే కు సాదర స్వాగతం పలికారు ఓటర్స్ డే సందర్భంగా జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఇఒ లు , తహశీల్దార్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాసరచన ఢ క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంశ పత్రం అందించి వారిని అభినందించారు ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం సీనియర్ ఓటర్స్ కి, కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న వారిని సన్మానించారు , ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు అనంతరం అధికారులు , ప్రజలతో ర్యాలీలో పాల్గొన్నారు చివరగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అందరికీ జాతీయ 16 వ ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఓటు అనేది ఎంతో అమూల్యమైనదని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు పొందడం ప్రతి పౌరుడి భాద్యత , ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం మన నియోజకవర్గంలో ప్రస్తుతం 2,41,000 ఓటర్లు ఉన్నారని, 18 సం " నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి , ప్రాంతానికి గాని మన భవిష్యత్తులో గాని మన దేశానికి గాని కావలసినటువంటి వ్యక్తులను ఎన్నుకోవడం ద్వారా ఈ దేశము సుభిక్షంగా సమగ్ర అభివృద్ధి చెందేలాగా ముందుకు పోయేదానికి వీలుంటుందని కాబట్టి విజ్ఞప్తి చేసేదేంటంటే 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్య దేశంలో మనం అన్ని విధాలుగా ఓటు వినియోగించుకోవడం ద్వారా ముందుకు పోగలుగుతామన్నారు.

## శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జనవరి 25**



శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల ఆవరణలో, ఒంగోలు క్యాంపస్ నందు ఈనెల 28వ తేదీ బుధవారం నాడు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో క్యాంపస్ ఫాక్స్ కన్, టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఎంపికల్లో ఇంటర్ పూర్తయిన విద్యార్థులు, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు మరియు డిగ్రీ పూర్తయిన విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్ కు తప్పనిసరిగా హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వెంటనే ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన విద్యార్థులకు 2.8 లక్షల నుండి 3.5 లక్షల వరకు ఏడాది పొందడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాల కోసం 9848246222, 9866119867, 9494941243 ఈ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ అధికారిగా తహసిల్దార్ కృష్ణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జనవరి 25**

ఉత్తమ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ చేతులమీదుగా తాసిల్దార్ కృష్ణారెడ్డి అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న తహసిల్దార్ కృష్ణారెడ్డికి కార్యాలయ సిబ్బందితోపాటు పలువురు తమ అభినందనలు తెలియజేశారు.

## బెల్లంకొండ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, జనవరి 25**

మండలంలోని కంబాలపాడు గ్రామం వద్ద గల బెల్లంకొండ విద్యాసంస్థల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం నాడు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారపు శెట్టి నాయుడు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, అధ్యాపకులతోపాటు బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే దామచర్ల

**కార్పొరేషన్ పెన్‌పవర్ , ఒంగోలు జనవరి 25**

ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు ఆదివారం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారిని, విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఆయన పరామర్శించారు. 37 వ డివిజన్ కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పరపు శ్రీనివాసరావుని, ప్రకాశం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ కౌన్సిలర్ సంధిరెడ్డి ఆనందరావును, 50 డివిజన్ కు చెందిన కుంచాల వెంకటేశ్వర్లు ని పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా నగరంలోని కర్నూలు రోడ్డు ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన పద్మావతి స్వీట్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## పుల్లల చెరువులో మెగా ఉచిత వైద్య శిబిరం

### 200 మందికి పైగా రోగులకు ఉచిత వైద్య సేవలు




**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 25**

పుల్లల చెరువు మండల కేంద్రంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సాధన హై స్కూల్ ప్రాంగణంలో కాసుల రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ మణికంఠ సురేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వృద్ధులు, పిల్లలు, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని ఆయన సూచించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు డాక్టర్ మణికంఠ సురేష్, డాక్టర్ మృదుల తేజస్విని తదితరులు పాల్గొని రోగులను సమగ్రంగా పరీక్షించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్త హీనత, షుగర్, థైరాయిడ్,జీర్ణ సంబంధిత వ్యాధులు, పిల్లల ఆరోగ్య సమస్యలు వంటి అనేక వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి 200 మందికి పైగా రోగులు హాజరై వైద్య సేవలు పొందారు. తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించి అవసరమైన సలహాలు, చికిత్సలు పొందడంతో రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పలువురు తెలిపారు. అనంతరం శిబిర నిర్వాహకులు కాసుల రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య సేవలను మరిన్ని గ్రామాల్లో నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన కోర్ల కుంట జానకి రఘు, పుల్లల చెరువు మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు గోవవరపు గురునాధం, మేడికొండ లక్ష్మణ్,వైద్య సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత చేతిలో దేశ భవిత



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 25**

దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, కొత్తగా ఓటర్లు గా నమోదైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాచర్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఓటుహక్కు మన బాధ్యత కూడా అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, తద్వారా ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ప్రలోభాలకు లొంగకుండా ఓటు సద్వినియోగం చేసుకొని మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పడి ఓటు హక్కు ప్రముఖ్యత వివరించి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో రాచర్ల మండల తహసీల్దార్ యల్. వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వెంకట రామిరెడ్డి, మండలం విద్య శాఖ అధికారి, బంగారు బాల్యం జిల్లా నోడల్ అధికారి గిరిధర్ శర్మ,రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ స్వాతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్,బూత్ లెవెలింగ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతమే లక్ష్యంగా కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేయాలి

### ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 25**



తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేయాలని ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ కమిటీ మొదటి సర్వసభ్య సమావేశం కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో నిర్వహించారు. ఈసమావేశానికి తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈపార్లమెంట్ కమిటీ సమావేశానికి ఒంగోలు పార్లమెంట్ కమిటీకి చెందిన అన్ని విభాగాల సభ్యులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉగ్ర మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధి, బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ప్రతి కమిటీ సభ్యుడు క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేయాలని సూచించారు. పార్లమెంట్ కమిటీలోని ప్రతి సభ్యుడు ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, ఆమండలంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ శ్రేణులను చైతన్యవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పాలన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. అలాగే కమిటీ సభ్యుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. పార్టీ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలయ్యేలా ప్రతి నెల కార్యవర్గ సమావేశం, అలాగే మూడు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశాన్ని నియోజకవర్గంల వారీగా నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈసమావేశంలో పార్లమెంట్ కమిటీ కార్యాలయ కార్యదర్శి, ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులు, కోశాధికారి, మీడియా కోఆర్డినేటర్తో పాటు కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## కోరిశపాడు బీఎల్ఓకు రాష్ట్ర స్థాయి పురస్కారం

**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్ జనవరి 25**

ప్రకాశం జిల్లా, అద్దంకి నియోజకవర్గానికి అరుదైన గౌరవం దక్కింది. కోరిశపాడు మండలం, పమిడిపాడు (కనగాలవారిపాలెం) పోలింగ్ బూత్ నెంబర్ 296 బీఎల్ఓ కుంభా. శిరీషకు రాష్ట్ర స్థాయి 'ఉత్తమ బూత్ లెవెల్ ఆఫీసర్' అవార్డు లభించింది. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో శిరీష చూపిన ప్రతిభకు గాను రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఈ అవార్డును ఎంపిక చేశారు. ఆమెకు రాష్ట్ర స్థాయి గుర్తింపు రావడంపై మండల అధికారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## నేడు ఎంపీడీవో కార్యాలయంలో ముగ్గుల పోటీలు

**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 25:**



మండల కేంద్రమైన గుడ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో రిపబ్లిక్ డే సందర్భంగా 26వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ముగ్గుల పోటీలు నిర్వహించబడునని స్థానిక ఎంపీడీఓ వై.వెంకటేశ్వర రావు ఆదివారం తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో తొలి మూడు స్థానాలలో నిలిచిన విజేతలకు మొదటి బహుమతిగా రూ:3000/-లు, ద్వితీయ బహుమతి రూ:2000/-, తృతీయ బహుమతిగా రూ:1000/- లు అందజేయనున్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వబడుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే అవకాశం మొదట నమోదు చేసుకున్న 30 మందికి మాత్రమేనన్నారు. ఆసక్తి కలవారు అంగన్వాడీ సూపర్వైజర్ నాగలక్ష్మి నెంబరుకు (9010952323) కాల్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోగలరని ఎంపీడీఓ కోరారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 25**

రాచర్ల మండలం చోళవీడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పందుమూర్తి హజరత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం వారి కుటుంబ సభ్యులను వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు - ఎమ్మెల్యే దామచర్ల

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 25**



భారత 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలు గణతంత్ర దినోత్సవాన్ని సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు .

## ఉత్తమ విశిష్ట సేవ ప్రతిభ కు ప్రశంసా పత్రం అందుకున్నా తహసిల్దార్ ఆర్. వాసుదేవరావు




**పామూరు, పెన్ పవర్, జనవరి 25**

ఎ.ఈ.ఆర్.ఓ.అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఉత్తమ అధికారిగా, ఉత్తమ విశిష్ట సేవ ప్రతిభ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారీ ప్రశాంస పత్రం కార్యక్రమం ఒంగోలు స్పందన హాల్లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారీ మరియు కలెక్టర్ పి.రాజాబాబు ఐఏఎస్. జాయింట్ కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రెటరీ రోణంకి గోపాలకృష్ణ ఐఏఎస్ది, ఆర్ఓ బి.సిహెచ్ ఓబులేసు చేతుల మీదుగా అవార్డు ప్రశాంస పత్రం పామూరు మండల తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు అందుకున్నారు. 2002 సంవత్సరం నుండి 2025 వరకూ, పరిశీలన, మ్యాపింగ్ ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకు, బూత్ లెవెల్లో చేర్చుటకై ప్రక్రియలో భాగంగా వారికి ఉత్తమ సేవ అవార్డు ప్రకటించినప్పుడు ఆయన తెలిపారు.

## ముత్తుముల ఎల్లారెడ్డికి మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డు

**మార్కాపురంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎల్లా రెడ్డికి అవార్డు అందజేసిన గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 25**

కొమరోలు మండలం బాదినేని పల్లి గ్రామానికి చెందిన, తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల ఎల్లారెడ్డికి గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డు 2026 ను ప్రధానం చేసి అభినందించారు. ముత్తుముల ఎల్లారెడ్డి గోబల్ హెల్ప్ ఫౌండేషన్ లో సభ్యులుగా ఉంటూ ఫౌండేషన్ అభివృద్ధికి పాటుపడుతూ ,అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేద నిరుపేద ప్రజలకు తనదైన శైలిలో సహాయ సహకారాలు అందిస్తున్నట్లుగా గుర్తించిన గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్, ముత్తుముల ఎల్లారెడ్డికి మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డు 2026 ను అందజేసి అభినందించారు. ఆదివారం మార్కాపురంలోని ప్రెస్ క్లబ్ లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొట్టిముక్కల చెన్న కేశవులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ సూపర్డెంట్ డాక్టర్ పి వి పి అంజనీ కుమారి, ఈ రమణమ్మ గుడివాడ సిఐ ఎస్కే కరీముల్లా యువతేజ ఫౌండర్ జి నాగబాబు యువ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కవి ఎం రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎల్లారెడ్డికి మేరా భారత్ మహాన్ అవార్డు ప్రదానం చేసి, ఆయన సేవలను కొనియాడుతూ అభినందించారు. తాను ఆధ్యాత్మికంగా, సామాజికంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా తెలుసుకుని తనకు అవార్డు అందజేసిన గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ గొట్టెముక్కల చెన్నకేశవులుకు, ఫౌండేషన్ ప్రతినిధులకు, కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులకు ఎల్లారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లారెడ్డికి ఉత్తమ సేవా అవార్డు లభించడం పట్ల బాదినేని పల్లె గ్రామ ప్రజలతో పాటు మండలంలోని పలు గ్రామాల పెద్దలు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ,రాజకీయ నేతలు అభినందిస్తున్నారు.

# పశ్చిమ బెంగాల్ వాసి లస్కర్ మృతి పై భిన్న ప్రకటనలు.

### పొంతన లేని ప్రకటనలతో అయోమయంలో ప్రజలు.

### పోలీసుల ప్రకటన ఒక విధం, మృతుని బంధువులు, షాపు నిర్వాహకులు ,ప్రత్యక్ష సాక్షుల కథనం మరో విధం.

### ఏది వాస్తవం-ఏది అవాస్తవం



**కొమరోలు పెన్ పవర్ జనవరి 25**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ముంజార్ ఆలం లస్కర్ మృతి సంఘటనపై పోలీసులు ఒక విధంగా, మృతుని బంధువులు ఒక విధంగా, మహి ఫ్యాషన్స్ షాపు నిర్వాహకులు మరో విధంగా ప్రకటనలు ఇవ్వడంతో ప్రజలు ఏది వాస్తవం ఏది అవాస్తవం అంటూ చర్చించుకుంటున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని బస్నూర్ గ్రామానికి చెందిన ముంజురాలం లస్కర్ మగ్గం తో పాటు చీరలు జాకెట్లకు డిజైన్ వర్క్ చేయడంలో సిద్ధహస్తుడు. కొమరోలు లోని మహి ఫ్యాషన్స్ షాపు నిర్వాహకులు ముంజూర్ ఆలం లస్కర్ ను ఈ నెల 1వ తేదీన తమ షాపులో పనిచేయుటకు ఒప్పందం కుదుర్చుకొని అతనితో పనులు చేయించుకుంటున్నారు. కాగా ఈనెల 20వ తేదీ ఉదయం తాను నివాసం ఉంటున్న మహి ఫ్యాషన్స్ షాప్ లో ముంజూరు ఆలం లస్కర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ముంజురాలం లస్కర్ మృతి చెందిన సంఘటనపై ఈనెల 20వ తేదీ ఉదయం షాపు నిర్వాహకులు అటు పోలీసులకు విలేకరులకు తెలిపిన సమాచారం మేరకు మంజూరు ఆలం లస్కర్కు మద్యం సేవించే అలవాటు ఉన్నదని ,అతడు పగలు కూడా మద్యం సేవించడం వలన మహిళలు షాపుకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని ,అందువల్ల మద్యం సేవించడం మానుకోవాలని పలుసార్లు లస్కర్ ను కోరామని వారు తెలిపారు. అయితే అతడు మద్యం సేవించడం కొనసాగిస్తూనే ఈ నెల 19వ తేదీ రాత్రి మద్యం సేవించి రాత్రి 9:30 గంటల సమయంలో షాపులో ఉన్న ఇతరులు నగిషి పని కొరకు ఇచ్చిన విలువైన జాకెట్లు చీరలను తన బ్యాగులో సర్దుకొని పారిపోయేందుకు ప్రయత్నించాడని ,ఆ సమాచారం ఒక టీ కొట్టు దుకాణదారుడు తమకు సమాచారం అందించడంతో తాము లస్కర్ కొరకు గాలింపు చేశామన్నారు. అయితే లస్కర్ మద్యం మత్తులో ఉన్నందువల్ల లక్ష్మయ్య హోటల్ వీధిలో తన బ్యాగును రోడ్డు పక్కన పడవేసి ,మరికొద్ది దూరంలో మద్యం మత్తులో పడిపోయి కనిపించాడని వారు తెలిపారు .ఆ మేరకు తాము లస్కర్ ను మరో వ్యక్తి సహకారంతో ద్విచక్ర వాహనంపై కూర్చోబెట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి అతనిపై దొంగతనం కేసు నమోదు చేయాలని కోరామన్నారు .అయితే లస్కర్ మద్యం మత్తులో ఉన్నందువల్ల, అతనిని ఉదయం పోలీస్ స్టేషన్ కు తీసుకు రావలసిందిగా పోలీసులు చెప్పడంతో తాము లస్కర్ ను మహి ఫ్యాషన్ షాప్ కు తరలించి సపర్యలు చేయగా మద్యం మత్తు నుంచి కొంత కోలుకున్నాడని , దీనితో తాము ఇంటికి వెళ్ళామని అయితే ఉదయం వచ్చి చూడగా లస్కర్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా కనిపించిందని ,ఆ మేరకు తాము అతనికి మంచినీళ్లు తాగించామని తెలిపారు. అనంతరం లస్కర్ ఆరోగ్య పరిస్థితిని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఉన్న అతని భార్యకు, కంభం లో ఉన్న లస్కర్ బంధువుకు సమాచారం అందించామని తెలిపారు. మరి కొద్ది సేపటికి లస్కర్ మృతి చెందినట్లుగా గుర్తించి, అతడు మృతి చెందిన విషయాన్ని తిరిగి అతని భార్యకు అతని బంధువులకు తెలియజేశామని ,అంతేకాక కొమరోలు పోలీసులకు కూడా లస్కర్ 19 రాత్రి పారిపోయేందుకు ప్రయత్నించడం నుంచి అతడు మృతి చెందిన వివరాలను తెలియజేశామన్నారు. తాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొమరోలు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో వచ్చి లస్కర్ మృతదేహాన్ని పరిశీలించి గదికి తాళం వేసి వెళ్లారని చెప్పారు .ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం 20వ తేదీ ఉదయం మహి ఫ్యాషన్ షాపులో పనిచేస్తున్న లస్కర్ తీవ్ర అనారోగ్యంతో ఉండగా, షాపు నిర్వాహకులు అతనికి మంచినీళ్లు తాగిస్తుండగా తాము చూసామని, మరి కొద్ది సేపటి తరువాత లస్కర్ మృతి చెందినట్లుగా తెలిసిందని తెలిపారు. ఇక కంభం లో ఉంటున్న లస్కర్ సమీప బంధువు సద్దాం లస్కర్ కు ముంజూర్ ఆలం లస్కర్ మృతి చెందిన సమాచారం అందడంతో అతడు అతని దగ్గర పని చేస్తున్న మరో ముగ్గురు కుర్రాళ్ళతో పాటు కంభం పట్టణానికి చెందిన ఒక ఎలక్ట్రీషియన్ తో కలిసి 20 తేది మధ్యాహ్నం కొమరోలు కు వచ్చాడు . మృతదేహానికి పోలీసులు పంచనామా అతని సమక్షంలోనే చేసి మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .పోస్టుమార్టం అనంతరం సద్దాం లస్కర్ గిద్దలూరులో అక్కడి పాత్రికేయులకు వాయిస్ ఇస్తూ, ముంజూర్ ఆలం లస్కర్ మద్యం మత్తులో ఉన్నాడని తనకు షాపు నిర్వాహకులు ఫోన్ ద్వారా తెలియజేయగా, లస్కర్కు నిమ్మకాయ రసం తాపించవలసిందిగా కోరానని, మరికొద్ది సేపటికే లస్కర్ మృతి చెందినట్లుగా తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారని పేర్కొన్నాడు .అంతకు ముందు రోజు షాపు నిర్వాహకురాలు లస్కర్ భార్యకు ఫోన్ చేసి తమ షాపులో పనిచేస్తున్న లస్కర్ తమ వద్ద 25 వేల రూపాయల అప్పు చేశాడని సదరు తప్పును వెంటనే చెల్లించి లస్కర్ ను తీసుకెళ్లాలని లేనియెడల అతనిని చంపేస్తామని హెచ్చరించారని తెలిపారు. అయితే లస్కర్ మద్యం మత్తు కారణంగా చనిపోలేదని ,షాపు నిర్వాహకురాలు ,ఆమె భర్త లస్కర్ పై దాడి చేసి కొట్టి చంపారని ఆరోపించాడు. అందువల్ల పోలీసులు వారిపై కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశాడు. ఇది ఇలా ఉండగా పోలీసులు ప్రకటించిన ప్రకటన మేరకు కొమరోలు లోని మహి ఫ్యాషన్ షాపులో పనిచేస్తున్న ముంజూర్ ఆలం లస్కర్ ఈనెల 19వ తేదీ మద్యం సేవించాడని ,ఆ సందర్భంగా అతడు ఆ రోజంతా ఆహారం తీసుకోకుండా తిరిగాడని, రాత్రి తాను నివాసం ఉంటున్న షాపుకు చేరుకొని నిద్రించాడని



తెలిపారు. 20 తేది ఉదయం షాపు యజమానురాలు షాపుకు వెళ్లి చూడగా లస్కర్ మృతి చెంది ఉండటాన్ని గమనించిన ఆమె సమాచారాన్ని ఆమె భర్తకు అందించిందని, ఆ మేరకు షాపు నిర్వాహకురాలు కొమరోలు పోలీసులకు సమాచారం అందించిందని తెలిపారు .సమాచారం అందుకున్న కొమరోలు ఎస్సై నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పరిశీలించి శవ పంచనామా నిర్వహించారన్నారు. శవ పంచ నామాలు లస్కర్ మృతదేహంపై అతడు చనిపోయేంత బలమైన గాయాలు లేవని అందువల్ల లస్కర్ మద్యం మత్తులో చనిపోయి ఉండవచ్చని, లేదా డీహైడ్రేషన్ కారణంగా చనిపోయి ఉండవచ్చని, లేదా విష ప్రయోగం వలన చనిపోయి ఉండవచ్చని, లేదా ఇతర కారణాలతోనైనా చనిపోయి ఉండవచ్చని పేర్కొంటూ లస్కర్ మృతి సంఘటనపై అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారన్నారు. అనంతరం లస్కర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని లస్కర్ బంధువులకు అప్పగించారని పేర్కొన్నారు. అయితే బెంగాల్ రాష్ట్రానికి చెందిన ముంజూరు ఆలం లస్కర్ అనుమానస్పద మృతి పై షాపు నిర్వాహకులు ,లస్కర్ బంధువులు, లస్కర్కు షాపు నిర్వాహకులు 20 తేది ఉదయం మంచినీళ్లు సాగిస్తున్న సంఘటన చూసిన ప్రత్యక్ష సాక్షులు, (పేర్లు తెలిపేందుకు నిరాకరించారు )పోలీసులు వేరువేరు విధంగా ప్రకటించడంతో ప్రజలు అయోమయానికి గురవుతూ, ఏది వాస్తవం ఏది వాస్తవం అంటూ చర్చించుకుంటున్నారు. పోలీసులు తెలిపిన ప్రకటన ప్రకారం లస్కర్ 19 తేదీ రాత్రి నుంచి 20వ తేదీ తెల్లవారుజాము మధ్య మృతి చెందాడా? లేక షాపు నిర్వాహకులు తెలిపిన వివరాల మేరకు 20 తేది ఉదయం 8 గంటల సమయంలోవారు అందించిన మంచినీళ్లు తాగుతూ తుది శ్వాస విడిచాడా ?అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

### ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలి.

### 18 సంవత్సరాలు వయసు నిండిన యువతి యువకులందరూ ఓటు హక్కు కై దరఖాస్తు చేసుకోవాలి.

### కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో దినోత్సవ కార్యక్రమం నిర్వహణ.





**కొమరోలు పెన్ పవర్ జనవరి 25**

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ,ప్రతి ఓటరు తన ఓటు హక్కును ఎన్నికల సమయంలో నిర్భయంగా వినియోగించుకోవాలని కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు .జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొన్న రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఆ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ ఓటర్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ వేసిన రంగు రంగుల ముగ్గులు ఆకర్షణగా నిలిచాయి .అనంతరం విద్యార్థులతో కలిసి కొమరోలు పట్టణంలో నినాదాలతో ,ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించారు. కొమరోలు లోని ఆంజనేయ స్వామి ఆలయ కూడలిలో మానవహారంగా ఏర్పడి ఓటు యొక్క ప్రాధాన్యత, ఓటు పొందవలసిన అవసరం, ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధానం, తదితర అంశాలపై తాసిల్దార్ భాగ్యలక్ష్మి ప్రసంగించి ఓటర్లను చైతన్య పరిచారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ,ప్రతి ఓటరు ఎన్నికల సమయంలో తమ ఓటును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటు హక్కు లేని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు అందరూ తమకు అందుబాటులో ఉన్న ఎన్నికల బూత్ కేంద్రాలకు వెళ్లి బి ఎల్ ఓ లకు తమ వివరాలు అందజేసి తమ పేరును నమోదు చేసుకోవాలని ,వాటిని పరిశీలించిన అనంతరం అర్హత గల వారందరికీ ఓటు హక్కు కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వై వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్లు పెద్ద దేవా నాయక్, రంగనాయకులు, శ్రీవిద్య, ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజ్యలక్ష్మి, వీఆర్వోలు ఎం పాండు, హనీషా ,ఎల్ వి వై రమణారావు, వీఆర్ఏలు రాజేశ్వరి ,హబీబా, వెంకటయ్య తో పాటు పలువురు వీఆర్ఏలు, కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు ,పలువురు ఉపాధ్యాయులు ఆ పాఠశాల విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## స్వర్ణ నంది అవార్డు ప్రధానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు.

### స్వర్ణ నంది అవార్డు స్వీకరించిన సిద్ధ సూర్య కుమారి.



**దొనకొండ జనవరి 25 పెన్ పవర్ :**

రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ స్వర్ణ నంది టాలెంట్ అవార్డ్స్ హైదరాబాద్ వారు ఫౌండేషన్ డైరెక్టర్ రుద్ర శ్రీనివాసరావు సమాజంలో సామాజికంగా పలు రకాలుగా సేవలందించినటువంటి వారిని గుర్తించి స్వర్ణనంది అవార్డును ప్రధానం చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ప్రకాశం జిల్లా ఒంగోలు నగరానికి చెందిన సిద్ధ సూర్య కుమారి వాసవి క్లబ్ లో ముఖ్య మెంబెర్ గా, సామాజికంగా, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు స్వర్ణ నంది అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు, అందులో భాగంగా దొనకొండ మండలానికి చెందిన బిజెపి మాజీ అధ్యక్షులు రొడ్డ వెంకట్రావు, ప్రకాశం జిల్లాబీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు లు హైదరాబాదులో రుద్ర హెల్పింగ్ ఫౌండేషన్ తరఫున స్వర్ణ నంది అవార్డు స్వీకరించిన సందర్భంగా సిద్ధ సూర్య కుమారికి ఇలాగే భవిష్యత్తులో రాజకీయంగా సామాజికంగా ఉన్నత పదవులు అధిరోహించాలని, ఎంతో ఉన్నతంగా ఎదగాలని హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాంస విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు

### పొదిలి మున్సిపల్ కమిషనర్ మారుతి రావు




**పొదిలి, పెన్ పవర్, జనవరి 25**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు పొదిలి నగర పంచాయతీ పరిధిలో జంతువు వధ, మాంస విక్రయాలు నిషేధిస్తున్నట్లు పొదిలి నగర పంచాయతీ కమిషనర్ ఏ మారుతి రావు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గణతంత్ర దినోత్సవం రోజు మాంస విక్రయాలు జర పరాదన్నారు. వ్యాపారులు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అలా కా కుండా జంతువుల వధతో పాటు మాంస విక్రయాలు జరిపితే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ మారుతి రావు హెచ్చరించారు.

## ఓటు అమూల్యమైనది

### బి ఎల్ ఓ శ్రీవల్లి



**పామూరు, పెన్ పవర్, జనవరి 25**

రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బి ఎల్ ఓ శ్రీవల్లి మాట్లాడుతూ ఓటు అమూల్యమైనది. ప్రతి ఒక్కరం మన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకుందాం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని అన్నారు. 18 నిన్న ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామస్థులు చేత బి.ఎల్.ఓ. శ్రీవల్లి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మార్నేని రామకృష్ణ, మార్నేని మాలకొండయ్య, బూత్ ఇంచార్జ్ చీమలదిన్నె రవీంద్రబాబు, బాసు శ్రీనువాసులురెడ్డి, జింక మధు, మన్నం సాయి, బాసు రాంమోహన్, చీమల దీన్నే రాజా, చీమల దీన్ని సుమంత్, పత్తిపాటి నరసింహం, బండారు రాజా, బండారు చిన్న కొండయ్య, బండారు చౌదరి, బండారు రవి, బచ్చు మాల్యాద్రి, కూడల మనోహర్ కృష్ణ, దూపాటి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిసి వసతిగృహాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలి

### వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పించే వసతులు సద్వినియోగం చేసుకోవాలి

### నాణ్యమైన పౌష్టికాహారం -మిగతా వసతులు కల్పన మాలక్ష్యం

### తల్లిదండ్రుల సమావేశంలో బిసి సహాయ సంక్షేమాధికారి హరి ప్రసాద్





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 25**

ప్రభుత్వ వసతిగృహాల్లో ప్రభుత్వం అన్నివసతులు కల్పిస్తున్నా వసతిగృహాల్లో విద్యార్థులు విద్యార్థునులు చేరే సంఖ్య నానాటికీ తగ్గుతుందని , ఈ ఏడాది విద్యా సంవత్సరం ఆ సంఖ్యను మరింత పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలని బిసి సహాయసంక్షేమాధికారి డి హరిప్రసాద్ కోరారు. ఆదివారం బిసి బాలికల వసతి గృహంలో జరిగిన తల్లి దండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిసి వసతిగృహాల్లో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తోందని , అసౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహాల్లో 3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఆ తరువాత డిగ్రీ నుంచి పి జి వరకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. మంగళ శుక్ర ,ఆదివారాల్లో చికెన్ , నాలుగు రోజులు కోడి గుడ్లు అందిస్తున్నామన్నారు. అల్పాహారం క్రింద పూరి , ఇడ్లీ పొంగలి తదితర ఆహారం అందిస్తున్నామన్నారు. కాకుండా బేడీషీట్స్, దుప్పట్లు, ప్లేట్లు గ్లాసులు, పిల్లలకు పంపిణీ చేస్తున్నామని., విద్యార్థునులకు మరికొన్ని అదనంగా అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల ముస్తాబు కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. ఇక్కడ బొట్టు కాటుక ,పౌడర్ దువ్వెన ఉంటాయన్నారు. ఇన్ని వసతులు కల్పిస్తున్నా విద్యార్థిని, విద్యార్థుల సంఖ్య పెరగటం లేదన్నారు. కారణాలను అన్వేషించాలసిన అవసరం ఏర్పడిందన్నారు.ఇంటి వద్ద తల్లిదండ్రులవలె చూసుకునే సిబ్బంది కూడా వసతిగృహాల్లో పంచేస్తున్నారన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల వసతి గృహాల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ఈకార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి పార్వతి బాయ్, సిబ్బంది, తల్లిదండుల పాల్గొన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

## గణతంత్ర దినోత్సవం కార్యక్రమానికి జయప్రదం చేయండి

**పామూరు, పెన్ పవర్, జనవరి 25.**



77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉదయం 9:00 గంటలకు కనిగిరి స్థానిక పార్టీ కార్యలయంలో నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ, గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతాయని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి వివిధ అనుబంధ విభాగాల సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, పార్టీ అభిమానులు పాల్గొనవలసినదిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోరారు.

## కొమరోలు లో ఘనంగా ఆనందోత్సవాలతో రథసప్తమి పర్వదిన వేడుకలు

### 11 మంది దేవతామూర్తుల విగ్రహాలను 11 ట్రాక్టర్ల పై అలంకరించి గ్రామోత్సవం నిర్వహించిన వెంకటేశ్వర స్వామి ఆలయ ఆలయ కమిటీ సభ్యులు.

### ఆదివారం సాయంత్రం గ్రామంలో నిర్వహించిన రథోత్సవం లో పాల్గొన్న వందలాది మంది భక్తులు.





**కొమరోలు పెన్ పవర్ జనవరి 25**

రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కొమరోలులో వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవతామూర్తుల తో అలంకరించిన 11 ట్రాక్టర్లతో గ్రామోత్సవం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుంచి ప్రారంభమైన దేవతామూర్తులతో అలంకరించిన ట్రాక్టర్లు ఒకే వరుసలో ర్యాలీగా గ్రామంలోని వీధులలో మేళతాళాలతో మహిళల కోలాటాలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరిగాయి. ఆ కార్యక్రమాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో ప్రజలు ఉత్సాహం చూపి దేవతామూర్తులకు కాయ కర్పూరం సమర్పించి భక్తిని చాటుకున్నారు. ఇక సాయంత్రం మూడు గంటల నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయం కు సంబంధించిన భారీ రథాన్ని భక్తులు తాళ్లతో లాగుతుండగా నినాదాలతో మేళతాళాలతో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుంచి ఇటు ఆర్టీసీ బస్టాండ్ వరకు, తిరిగి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు భారీ ఊరేగింపుతో రథోత్సవం నిర్వహించారు, అతిపెద్ద రథంతో నిర్వహించిన రథోత్సవ సందర్భంగా విద్యుత్ తీగల కు అంతరాయం కలిగి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వీలుగా ముందస్తుగా విద్యుత్ శాఖ అధికారులు పట్టణంలో సాయంత్రం మూడు గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. రథోత్సవం సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు కలిసిన సీఎస్ పురం, పిసి పల్లి మండలాల నాయకులు.

**పామూరు, పెన్ పవర్, జనవరి 25**

శీలంవారిపల్లి లోని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు క్యాంపు కార్యాలయంలో సీఎస్ పురం, పిసి పల్లి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వైసీపీ ముఖ్యనాయకులు ఆదివారం కదిరి బాబురావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వారు చర్చించుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సియస్ పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పెరుగు సుబ్బారామయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బుజ్జి, చెన్నపునాయునిపల్లి సర్పంచ్ యనమల సుబ్బయ్య, నూనె పోలయ్య, వై.గోపాల కృష్ణ, పిసిపల్లి మండలం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోలు జయరామి రెడ్డి, నరాల కొండారెడ్డి, వి.నాగిరెడ్డి, ముప్పూరి శ్రీనివాసులు, మడతల ఓబుల్ రెడ్డి, లింగాలదిన్నె నరసింహారెడ్డి, మూలె మాల్యాద్రి, మునగల నారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్ రెడ్డి, కదిరి రమణయ్య, మూరం కాశిరెడ్డి కదిరి బాబురావు ను కలిసి వారిలో ఉన్నారు.



## జిల్లా స్థాయి పోటీల్లో కందుకూరు విద్యార్థుల విజయదుందుభి






**కందుకూరు పెన్ పవర్, జనవరి 25**

16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లాలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం డిబేట్, క్విజ్ వ్యాసరచన పోటీల్లో సీనియర్ జూనియర్ విభాగాల్లో కందుకూరు చెందిన విద్యార్థినీ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. సీనియర్ విభాగంలో టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి కే.శివకుమార్ డిబేట్ లో ప్రథమ బహుమతి, అదే కళాశాలకు చెందిన ఆర్. మహేష్ (ఫైనల్ ఇయర్) క్విజ్ లో రెండవ బహుమతి, ఎస్. కే. సైదాబీ (ఫైనల్ ఇయర్) వ్యాసరచనలో రెండవ బహుమతి సాధించారు. జూనియర్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ కు చెందిన జోయల్ సుధాకర్ క్విజ్ లో మొదటి బహుమతి, నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన చెందిన ఎస్. ఆదిత్య డిబేట్ లో మొదటి బహుమతి సాధించారు. ఈ విద్యార్థిని విద్యార్థులు అందరికీ నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. 8 నియోజకవర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, ఆరు విభాగాల్లో పోటీలు జరగగా ఐదు విభాగాల్లో కందుకూరు చెందిన విద్యార్థిని విద్యార్థులు విజయం సాధించడం చాలా ఆనందంగా ఉందని సబ్ కలెక్టర్ డి హిమవంశీ తెలియజేశారు. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థినీ విద్యార్థుల్ని వారిని ప్రోత్సహించిన అధ్యాపకులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి -సబ్ కలెక్టర్ హిమ వంశీ






**కందుకూరు పెన్ పవర్, జనవరి 25**

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ అన్నారు. 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సంధర్భంగా సబ్ కలెక్టర్ కందుకూరు నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి దామెర హిమ వంశీ కందుకూరు నందు ర్యాలీ నిర్వహించారు. అలాగే ప్రతి ఒక్కరు ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే ప్రతి పౌరుడు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవలసిందిగా తెలియజేసియున్నారు. సీనియర్ ఓటర్లను గుర్తించి వారికి సన్మానం చేశారు.. అలాగే ఎలక్షన్ వర్క్ నందు ప్రతిభ కనబరిచిన ఉత్తమ బి ఎల్ ఓ సూపర్వైజర్లకు బి ఎల్ ఓ లకు మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. అలాగే ఎన్నికల గురించి , ఓటు హక్కు గురించి విద్యార్థులకు అవగాహన కొరకు క్విజ్, డిబేట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సీనియర్ జూనియర్ లెవెల్ క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయిలో కందుకూరు నియోజక వర్గానికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి, రెండవ స్థానంలో గెలిచినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ డిఏవో లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్, అనూష, ఇంచార్జ్ తహసీల్దార్ హుస్సైనయ్య , మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి ఇతర ఉపాధ్యాయులు, ఎలక్షన్ సీనియర్ అసిస్టంట్ చంద్రయ్య అలాగే సబ్ కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీలను అమలులో కూటమి ప్రభుత్వం విఫలం -మాజీ ఎమ్మెల్యే కదిరి



**పామూరు, పెన్ పవర్, జనవరి 25**

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యిందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మండిపడ్డారు. ఆదివారం శీలంవారిపల్లెలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు దావోస్ పర్యటన పబ్లిసిటీలో పీక్ పెట్టుబడులను ఆహ్వానించడంలో వీక్ అని కదిరి బాబురావు ఎద్దేవా చేశారు .కూటమి ప్రభుత్వము ఏర్పడి 18 నెలలు కావస్తున్న నేటికీ కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, పక్క గృహాలు, మంజూరు చేయడంలో విఫలమయ్యారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి మోసం చేసారని విమర్శించారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పి పి పి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పి పేదలకు విద్యా వైద్యాన్ని దూరం చేయడం దారుణమన్నారు .ఈ సమావేశంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు ,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పెరుగు సుబ్బరామయ్య ,ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ బుజ్జి ,చెన్నపునాయునిపల్లి సర్పంచ్ యనమల సుబ్బయ్య ,నూనె పోలయ్య ,వై గోపాల కృష్ణ ,పిసిపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి ,రెడ్డి, నరాల కొండారెడ్డి, వి.నాగిరెడ్డి, ముప్పూరి శ్రీనివాసులు,మడతల ఓబుల్ రెడ్డి, లింగాలదిన్నె నరసింహారెడ్డి, మూలె మాల్యాద్రి, మునగల నారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్ రెడ్డి,బలభద్ర జాన్ బాబు ,మేక భాస్కర్ కె రమణయ్య,మూరం కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ ఆధారిత యుకె సంస్థ స్టాట్స్ పర్ఫామ్ లో ప్రకాశం విద్యార్థులకు ఉద్యోగాలు



**కందుకూరు పెన్ పవర్,జనవరి 25**

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్ లో అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గాంచిన యుకె – మల్టీనేషనల్ సంస్థ స్టాట్స్ పర్ఫామ్ ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ విశేష విజయాన్ని సాధించింది. ఈ డ్రైవ్లో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ విభాగాలకు చెందిన తుదివ సంవత్సరం బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు. సంస్థలో డేటా అనలిస్ట్ హోదాకు రూ. 3.5 లక్షల వార్షిక వేతనంతో నియామకాలు చేపట్టడం విశేషం. సంస్థ హెచ్ఆర్ ప్రతినిధులు అషిక్ రహ్మాన్ నవ్సత్ బాను పర్యవేక్షణలో జరిగిన ఈ నియామక ప్రక్రియ బహుళ దశల్లో సాగింది. సాంకేతిక నైపుణ్యాలు, విశ్లేషణా సామర్థ్యం, కమ్యూనికేషన్ ప్రతిభను పరీక్షించే విధంగా రాత పరీక్షలు, సాంకేతిక రౌండ్లు, వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ డ్రైవ్లో 36 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం గర్వకారణం. ఇది విద్యార్థుల కళాశాల అకడమిక్ క్రమశిక్షణ, అంతర్గత శిక్షణా ప్రణాళికలు, లక్ష్య సాధన పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని సూచించారు. తుదివ సంవత్సరం ముగిసే నాటికి అర్హులైన విద్యార్థులకు 100 శాతం ప్లేస్మెంట్ లక్ష్యం సాధించడమే సంస్థ సంకల్పమని స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం కళాశాల ఇంటర్న్షిప్లు, వర్క్షాప్లు, హ్యాకథాన్లు, ఇండస్ట్రియల్ విజిట్స్, కాన్ఫరెన్సులు ప్రోత్సహిస్తూ వారిని పరిశ్రమ వాతావరణానికి సిద్ధం చేస్తోందని తెలిపారు. ఈ సమగ్ర శిక్షణ విధానం వలన విద్యార్థులు జాబ్ మార్కెట్లో ఆత్మవిశ్వాసంతో నిలబడగలుగుతున్నారని పేర్కొన్నారు. ఈ నియామక డ్రైవ్ విజయవంతంగా నిర్వహించడంలో అకడమిక్స్ ఇన్చార్జ్ ఎస్.ఎన్. మీరావలి, ప్లేస్మెంట్ డైరెక్టర్ డా. వి. విక్రం, ట్రైనింగ్ ప్లేస్మెంట్స్ అధికారి సాహిత్య, సుమలత, భరద్వాజ్, ట్రైనింగ్ విభాగ సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

## సూర్య వాహన సేవలో దర్శనమిచ్చిన మదన వేణుగోపాల స్వామి

**పామూరు, పెన్ పవర్, జనవరి 25**

శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానములో రథసప్తమి సందర్భంగా సూర్య ప్రభవాహనంపై పట్టణంలోని మాడ వీధులలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన వేణుగోపాల స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. అంగరంగ వైభవంగా తీన్మార్, కోలాటముల మధ్య శ్రీ స్వామి వారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథ సప్తమి ఉత్సవాలను వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో వీధుల్లో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.





## తార్ ముఠా హల్చల్: ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న అద్దంకి సి.ఐ సుబ్బరాజు

### ప్రజలు సమాచారం ఇవ్వాలని పోలీసుల విజ్ఞప్తి

**అద్దంకి ఆర్సి ఇన్చార్జ్,**
**పెన్ పవర్ జనవరి 25**




నెల్లూరు జిల్లా, గూడూరు పట్టణంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 'తార్' ముఠా సభ్యులు బరితెగించారు. జనవరి 24వ తేదీన పట్టణంలోని ఒక ఇంట్లో చొరబడిన దుండగులు, భారీ దొంగతనానికి పాల్పడ్డారు. వెళ్తూ వెళ్తూ రెండు ద్విచక్ర వాహనాలను కూడా ఎత్తుకెళ్లారు. ఘటనా స్థలంలో వేలిముద్రలను సేకరించిన క్లూస్ టీమ్, అవి మధ్యప్రదేశ్కు చెందిన 'బారు' అనే అంతరాష్ట్ర దొంగవిగా గుర్తించారు. ఇతనిపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లోని పలు పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. కాగా, ఇదే ముఠా ఆదివారం జనవరి 25న నెల్లూరు శివారులోని ఒక వైన్ షాపులో చోరీకి ప్రయత్నించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వీరి వద్ద గూడూరులో దొంగిలించిన "ఏ.పీ 03 బీ.పీ 6742, జి.జె 11 బి. ఎన్ 2575" నంబర్లు గల రెండు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాత్రి గస్తీ నిర్వహించే సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. పైన పేర్కొన్న వాహనాలు గానీ, అనుమానిత వ్యక్తులు గానీ కనిపిస్తే వెంటనే స్థానికంగా ఉన్నా పోలీసులకు సమాచారం అందించాలని అద్దంకి సి.ఐ సుబ్బరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సూర్యకుమార్ యాదవ్ ఫామ్ పై రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

- టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు
- సూర్య ఒక పెద్ద ఆటగాడని, అతని ఫామ్ జట్టుకు ఎంతో ముఖ్యమని వ్యాఖ్య
- అతడి అనూహ్య షాట్లు బౌలర్లపై తీవ్ర ఒత్తిడి పెంచుతాయన్న రోహిత్
- ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలిని కూడా మెచ్చుకున్న హిట్ మ్యాన్
- ప్రపంచకప్ ఒత్తిడిని తట్టుకునే సత్తా జట్టుకు ఉందని ధీమా



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తిరిగి ఫామ్‌లోకి రావడంపై హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ప్రశంసలు కురిపించాడు. సూర్య ఒక 'బిగ్ ప్లేయర్' అని, అతని ఫామ్ జట్టుకు ఎంతో మేలు చేస్తుందని అన్నాడు. స్వదేశంలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు సూర్య లయ అందుకోవడం జట్టుకు చాలా కీలకమని అభిప్రాయపడ్డాడు. జియోహాట్‌స్టార్‌తో మాట్లాడుతూ రోహిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "సూర్య లాంటి కీలక ఆటగాడు ఫామ్‌లో లేకపోతే జట్టు బ్యాటింగ్ లైనప్ బలహీనపడుతుంది. అతను నిలకడగా రాణించే ఆటగాడు. సూర్య తన అసాధారణ షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల ప్రణాళికలను దెబ్బతీస్తాడు. బంతిని ఊహించని ప్రదేశాలకు తరలిస్తూ ఒత్తిడి పెంచుతాడు. అలాంటి ఆటగాడు ఫామ్‌లో ఉంటే జట్టు మొత్తం ఆత్మవిశ్వాసంతో ఉంటుంది" అని వివరించాడు. ఇటీవలే న్యూజిలాండ్‌పై జరిగిన మ్యాచ్‌లో సూర్య 82 పరుగులతో అజేయంగా నిలిచి, దాదాపు 23 ఇన్నింగ్స్‌ల తర్వాత అర్ధశతకం నమోదు చేసిన విషయం తెలిసిందే. సూర్యకుమార్‌కు ఆటపై మంచి అవగాహన ఉందని రోహిత్ తెలిపాడు. "ఐపీఎల్‌లో మేమిద్దరం కలిసి చాలా మ్యాచ్‌లు ఆడాం. ఆటలోని పరిస్థితులపై అతని స్పందన చాలా స్పష్టంగా ఉంటుంది. జట్టులోని ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఎలా రాబట్టాలో అతనికి బాగా తెలుసు" అని అన్నాడు. ఇదే సమయంలో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్‌ను కూడా రోహిత్ మెచ్చుకున్నాడు. "అభిషేక్ కేవలం దూకుడుగా ఆడటమే కాదు, చాలా తెలివిగా బ్యాటింగ్ చేస్తున్నాడు. పవర్‌ప్లేలో అతను ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టుకు సగం పని పూర్తి చేస్తాయి. బౌలర్లను ఎదుర్కోవడానికి అతను నెట్స్‌లో చాలా కష్టపడతాడు" అని రోహిత్ పేర్కొన్నాడు. ప్రపంచకప్‌లో ఒత్తిడితో కూడిన క్షణాలు ఎదురైనా, వాటిని తట్టుకుని నిలబడే సత్తా భారత ఆటగాళ్లకు ఉందని ధీమా వ్యక్తం చేశాడు.

# సంజూకి డేంజర్ బెల్స్... రేసులోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్!

- ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్‌తో సంజూ శాంసన్ ఓపెనింగ్ స్థానంపై ఒత్తిడి
- అభిషేక్ శర్మతో కలిసి ఓపెనర్‌గా వస్తున్న సంజూ వరుసగా విఫలం
- ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఓపెనర్
- వరల్డ్ కప్ తుది జట్టులో స్థానానికి కివీస్ సిరీస్ సంజూకి కీలకం
- శాంసన్ టెక్నిక్‌పై మాజీ క్రికెటర్ డబ్ల్యూవీ రామన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ టీమిండియాలో ఓపెనింగ్ స్థానంపై ఆసక్తికర చర్చ మొదలైంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఓపెనర్‌గా సంజూ శాంసన్ వరుసగా విఫలమవుతుండగా, మరోవైపు ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 76) మెరుపు ఇన్నింగ్స్‌తో తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. దీంతో అభిషేక్ శర్మకు జోడీగా ఎవరిని బరిలోకి దించాలనే దానిపై తీవ్ర చర్చ కొనసాగుతోంది. టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టి మరీ సంజూ శాంసన్‌కు టీమ్ మేనేజ్‌మెంట్ ఓపెనర్‌గా అవకాశాలు ఇచ్చింది. గతంలో ఐదు మ్యాచ్‌లలో మూడు సెంచరీలు సాధించిన రికార్డుతో జట్టులోకి వచ్చిన శాంసన్, తనకిచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నాడు. కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లలో కేవలం 10, 6 పరుగులకే ఔటయ్యాడు. ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో అతని బలహీనత మరోసారి బయటపడింది. గతంలో ఇంగ్లండ్ సిరీస్‌లోనూ జోఫ్రా ఆర్చర్ వంటి ఫాస్ట్ బౌలర్ల చేతిలో అవుటై తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఓపెనర్ డబ్ల్యూవీ రామన్.. శాంసన్ బ్యాటింగ్ టెక్నిక్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "బంతి వేగానికి తగ్గట్టు బ్యాట్ స్వింగ్ వేగాన్ని సర్దుబాటు చేసుకోనంత వరకు శాంసన్ నిలకడగా రాణించలేడు. ఒక కారును అన్నిచోట్లా, అన్ని సమయాల్లో ఒకే వేగంతో నడపలేం కదా" అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు.

ఇక, స్వదేశంలో జరగనున్న వరల్డ్ కప్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ఉన్న భారత్‌కు ఈ సిరీస్ కీలకం. జట్టు కూర్పు దాదాపు ఖరారైనప్పటికీ, ఓపెనింగ్ స్థానంపై నెలకొన్న ఈ పోటీ తలనొప్పిగా మారింది. ఇవాళ జరిగే మూడో టీ20లో రాణించకపోతే సంజూ శాంసన్ ప్రపంచకప్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉంది.

# దెబ్బకు దిగొచ్చిన పాకిస్థాన్.. టీ20 ప్రపంచకప్‌కు జట్టు ప్రకటన

- టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన పీసీబీ
- బహిష్కరణ ఊహాగానాలకు తెరదించుతూ టోర్నీలో పాల్గొంటున్నట్లు వెల్లడి
- సల్మాన్ అలీ అఘా సారథ్యంలో బరిలోకి దిగనున్న పాకిస్థాన్
- జట్టులోకి తిరిగి వచ్చిన బాబర్ ఆజం, షహీన్ అఫ్రిది
- పేసర్ హారిస్ రవూఫ్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌లపై వేటు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో తమ భాగస్వామ్యంపై నెలకొన్న సందిగ్ధతకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తెరదించింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా టోర్నీని బహిష్కరిస్తుందన్న ఊహాగానాలను పక్కనపెడుతూ ఇవాళ 15 మంది సభ్యులతో కూడిన జట్టును అధికారికంగా ప్రకటించింది. సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పాక్ జట్టు ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగనున్నట్లు స్పష్టం చేసింది. ఇటీవల బంగ్లాదేశ్ ఈ టోర్నీ నుంచి తప్పుకోవడంతో, ఆ దేశానికి మద్దతుగా పాకిస్థాన్ కూడా అదే బాటలో పయనిస్తుందని ప్రచారం జరిగింది. అయితే, టోర్నీ నుంచి వైదొలిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఐసీసీ హెచ్చరించిన కొద్ది గంటల్లోనే పీసీబీ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆకిబ్ జావెద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ మైక్ హెస్సన్ ఆధ్వర్యంలో సమతూకంతో కూడిన, దూకుడైన జట్టును ఎంపిక చేసినట్లు పీసీబీ పేర్కొంది.

**తిరిగొచ్చిన బాబర్, షహీన్.. రవూఫ్, రిజ్వాన్‌లకు షాక్**

అభిమానులకు ఊరటనిచ్చేలా స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజం, షహీన్ షా అఫ్రిది తిరిగి జట్టులోకి వచ్చారు. ఇటీవలి టీ20 సిరీస్‌లకు దూరమైన ఈ ఇద్దరు సీనియర్లు జట్టుకు ఎంతో స్థిరత్వాన్ని తీసుకువస్తారని భావిస్తున్నారు. బాబర్ రాకతో బ్యాటింగ్ లైనప్ బలోపేతం కానుండగా, షహీన్, నసీమ్ షా పేస్ దళాన్ని ముందుండి నడిపించనున్నారు.

అయితే, ఈ జట్టు ఎంపికలో కొన్ని అనూహ్య నిర్ణయాలు కూడా ఉన్నాయి. స్టార్ ఫాస్ట్ బౌలర్ హారీస్ రవూఫ్‌పై సెలక్టర్లు వేటు వేశారు. 2025 ఆసియా కప్‌లో ఫామ్ కోల్పోవడం, ఫిట్‌నెస్ సమస్యల కారణంగా అతడిని పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. అలాగే, బిగ్ బాష్ లీగ్‌లో పెద్దగా రాణించని సీనియర్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌కు కూడా జట్టులో చోటు దక్కలేదు.

**పాకిస్థాన్ జట్టు:** సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహ్మద్ నఫాయ్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (వికెట్ కీపర్), సైమ్ అయూబ్, షహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), ఉస్మాన్ తారిఖ్.




# టాప్ టెక్నీషియన్లు హీరోగానూ సక్సెస్ అయ్యేనా?



టెక్నీషియన్లు మ్యాకప్ వేసుకుని నటులుగా తెరంగేట్రం చేయడం కొత్తేం కాదు. చాలా కాలంగా కొనసాగుతున్నదే. తాజాగా మరికొంత మంది టెక్నీషియన్లు హీరోలగా ఎంట్రీ ఇస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సంపాదించుకున్నరాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ -ఎల్లమ్మ-తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఎప్పటి నుంచో మనసులో నటించాలి అనే కోరిక ఉన్నా ఇంత కాలం పెదవి దాటి రాలేదు. -ఎల్లమ్మ-కు హీరో సెట్ అవ్వకపోవడంతో? అందుకోసం తానే హీరోగా మారుతున్నాడు. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ హీరో కం మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తున్నాడు. ఇందులో డప్పు కళాకారుడిగా కనిపించనున్నాడు. అలాగే పాన్ ఇండియా డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. -డీసీ- సినిమాతో హీరోగా తెరంగేట్రం చేస్తున్నాడు. సినిమాలో ఆయనకు జోడీగా వామిగా గబ్బి నటిస్తోంది. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఈ సినిమా తర్వాత లోకేష్ నటుడిగా కొన సాగుతుడా? లేదా? అన్నది చూడాలి. అలాగే మాలీవుడ్ డైరెక్టర్ అభిషన్ జీవింత్ -విత్ లవ్- తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఇందులో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటిస్తోంది. మదన్ ధర్శకత్వం వహిస్తున్నాడు. వచ్చే నెలలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే టాలీవుడ్ కోరియోగ్రాఫర్ యష్ ని హీరోగా పరిచయం చేసే బాద్యత స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తీసుకున్నారు. యశ్ హీరోగా -ఆకాశం దాటి వస్తావా- అనే చిత్రాన్ని రాజుగారు ప్రారంభించి చాలా కాలమవుతోంది. శశి కుమార్ ని డైరెక్టర్ గా ఎంచుకున్నారు. కానీ ఈ సినిమా ఏ దశలో ఉందో? తెలియదు. ప్రకటించి చాలా కాలమవుతుంది. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. కానీ షూటింగ్ పూర్తయిందా? అసలు ఈ సినిమా ఉందా? రద్దయిందా? అన్నది కూడా క్లారిటీ లేదు. అలాగే ఫైట్ మాస్టర్ ఫీటర్ హెయిన్స్ హీరోగా ఓ సినిమా చేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. కానీ ఆ సినిమా ప్రారంభమైందా? లేదా? అన్నది తెలియదు. ఈ చిత్రానికి వెట్రీ మారన్ డైరెక్టర్ గా ఫిక్స్ అయ్యారు. ప్రభుదేవా కూడా తొలుత కొరియోగ్రాఫర్ గానే పని చేసాడు. ఆ తర్వాతే నటుడిగా, దర్శకుడిగా తెరంగేట్రం చేసి సక్సెస్ అయ్యాడు. రాఘవ లారెన్స్ కూడా కొరియోగ్రాఫర్ గానే ఎంట్రీ ఇచ్చి దర్శకుడిగా, హీరోగా సక్సెస్ అయిన సంగతి తెలిసిందే.




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com